SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 364 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 24 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# మేడారం జాతరకు నిధులు ఇవ్వాల్సిందే!



జాతీయ పండుగగా కేంద్రం గుర్తించాలి



- కేంద్రానికి సీఎం రేవంత్ డిమాండ్
- మేడారం సందర్శన.. అభివృద్ధి పనులపై సమీక్ష
- జాతరలోగా పనుల పూర్తికి ఆదేశాలు
- గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు
- నిలువెత్తు బంగారం సమర్పించిన సీఎం

**ములుగు, సెప్టెంబర్ 23:** ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు-తన జన్మ ధన్యమైనట్లేనన్నారు.

మిగతా 2 లో



# మనందరి లక్ష్యం ఆరోగ్యాంధ్రప్రదేశ్

## ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యం

- ఏపీలో 98 శాతం ఆస్పత్రుల్లోనే ప్రసవాలు
- సిజేరియన్ల నిరోధానికి తక్షణ చర్యలు
- వచ్చే ఏడాదికి రాష్ట్ర జనాభా 5.37 కోట్లు
- ఆరోగ్యం విషయంలోనూ రాజకీయాలు
- ప్రభుత్వం వద్దకు ప్రతి ఒక్కరి ఆరోగ్య డేటా
- ప్రజలు జీవన విధానం మార్చుకోవాలి
- అసెంబ్లీలో వైద్యారోగ్యశాఖపై చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి:** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి ఆకాంక్ష అని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మంగళవారం వైద్యా, ఆరోగ్య శాఖ పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. 2026 నాటికి ఏపీలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారని వెల్లడించారు. 2047 నాటికి చైనా జనాభా 100 కోట్లే ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యమని సూచించారు. యూపీ, బిహార్ వల్లే జనాభా బ్యాలెన్స్

మిగతా 2లో




# కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

- లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేశారు
- మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

"రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానం చెప్పడం లేదన్నారు. కేసీఆర్ చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు."

# తిరుమల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



## శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమం

తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు.


# పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి



హైకోర్టులో సవాల్ చేసిన సీనియర్ ఐఏఎస్ స్మితా సబర్వాల్

02

# గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్



- విచారణకు స్వీకరించిన సీజే ధర్మాసనం

02

# రాజీ పడేదే లేదు

- కృష్ణా ట్రిబ్యునల్ ముందు ప్రభుత్వం వాదనలు
- కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కు కోసం రాజీ లేదు
- ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపిస్తున్న ప్రభుత్వం
- 555 టీఎంసీ నీరు కావాలని డిమాండ్
- కర్ణాటక ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపును వ్యతిరేకించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి

02



కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.



# నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమీషన్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ హరీష్ రావు

03

నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని హరీష్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు.

# డీసీసీ అధ్యక్షుల నియామకంపై కాంగ్రెస్ కసరత్తు

పరిశీలకులతో నివేదికలు సిద్ధం చేస్తున్న పార్టీ

03





03

# కేటీఆర్‌కు అరుదైన గౌరవం

తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం

# తల్లికి వందనపై మండలిలో వాడీవేడి చర్చ



- కొందరికే ఇస్తూ.. అబద్దాలు చెబుతున్నారు
- సర్కార్ తీరుపై మండిపడ్డ విపక్షనేత బొత్స
- అందరికీ ఇస్తున్నామని.. ఫీజు బకాయిలపై చర్చకు సిద్ధం
- మండలిలో విపక్ష సభ్యుల ప్రశ్నలకు లోకేష్ సమాధానం
- హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా వైకాపా వాకౌట్

**అమరావతి :** తల్లికి వందనం పథకంపై వైసీపీ ఎమ్మెల్సీలకు మంత్రి నారా లోకేష్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మంగళవారం శాసనమండలి సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా తల్లికి వందనం లబ్ధిదారులు

మిగతా 5 లో



# దవాఖానల నిర్వహణలో ఆ మూడే కీలకం

02

మంత్రి దామోదర రాజా నర్సింహా



## డీసీసీ అధ్యక్షుల నియామకంపై కసరత్తు

### పరిశీలకులతో నివేదికలు సిద్ధం చేస్తున్న పార్టీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** తెలంగాణలో డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియను సీరియస్‌గా ప్రారంభించడానికి ముందుగా 22 మంది పరిశీలకులను కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. ఈ నియామక పక్రియలో జిల్లా స్థాయి బాధ్యతలు పరిశీలకులకి అప్పగించబడ్డాయి. ప్రత్యేకంగా నియమించబడిన పరిశీలకులు ప్రతి జిల్లాలో డీసీసీ అధ్యక్షుల ఎంపికపై సూపర్ పవర్స్ కలిగి ఉంటారు. దీని ద్వారా నియామక పక్రియ పూర్తిగా పారదర్శకంగా, సమగ్రంగా జరుగుతుందని పార్టీ వర్గాలు అంటున్నాయి. తెలంగాణలోని డీసీసీ అధ్యక్షుల ఎంపిక కోసం పరిశీలకులు సీరియస్‌గా కసరత్తు చేస్తున్నారు. అన్ని నియామకాలు, నియమాలు కఠినంగా పరిశీలించి, అనవసర అడ్డంకులు లేకుండా అధ్యక్షులను ఎంచుకోవడం కోసం ఈ ప్రయత్నం జరుగుతోంది. పరీక్షల తర్వాత, పరిశీలకులు జిల్లా అధ్యక్షుల ఎంపికను ముగించి, ఆఐఈఈ అధికారికంగా ప్రకటించనుంది. త్వరలోనే తెలంగాణలో ప్రతి జిల్లాకు డీసీసీ అధ్యక్షులు పూర్తి స్థాయిలో నియమించబడతారు. ఈ చర్య, కాంగ్రెస్ పార్టీలో లోకల్ లెవల్ నాయకత్వాన్ని పునర్నిర్మించడానికి, కేంద్రం , రాష్ట్ర నాయకత్వం మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడానికి కీలకంగా ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి : స్మితా సబర్వాల్

### హైకోర్టులో సవాల్ చేసిన సీనియర్ ఐఏఎస్



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు- సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషి హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ-వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు- అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

### విచారణకు స్వీకరించిన సీజే ధర్మాసనం

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్ పత్రాల పునర్ మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ-జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్‌మూల్యాంకనం చేయాలని టీ-జీపీఎస్సీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ ఎనిమిది నెలల్లో పక్రియ పూర్తి చేయపోతే మెయిన్స్ మళ్లీ నిర్వహించాలని ఆదేశించారు. దీనిపై గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

## దూసుకెళ్తున్న బంగారం ధరలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** బంగారం ధర రోజురోజుకు రికార్డు స్థాయిలో దూసుకెళ్తోంది. తాజాగా దిల్లీలో మరో రూ.2 వేలకుపైగా పెరిగి రూ.1,18,900లకు చేరుకుంది. ముందు రోజు రూ.1,16,000గా నమోదైన విషయం తెలిసిందే. అటు- వెండి కూడా భారీగా పెరిగింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం దిల్లీ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,39,600కు చేరుకుంది. ఓవైపు డాలరుతో రూపాయి విలువ కనిష్ఠ స్థాయికి పడిపోవడం, హెచ్-1బీ వీసా రుసుము పెంపు నేపథ్యంలో బంగారం ధర సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది.



# కుంభమేలా పుణ్యమేంది.. మేడారం పాపమేంది

మొదటి పేజీ తరువాయి

సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను



చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు. చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.

## రాజీ పడేదే లేదు..

### కృష్ణా ట్రిబ్యునల్ ముందు ప్రభుత్వం వాదనలు

### కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కు కోసం రాజీ లేదు

### ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపిస్తున్న ప్రభుత్వం

### 555 టీఎంసీ నీరు కావాలని డిమాండ్



**ఢిల్లీ, సెప్టెంబర్23:** కృష్ణా జలాల వివాదంపై ఢిల్లీలో కృష్ణా ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలను వినిపిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ వాదనల వివరాలను వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ మూడు రోజుల పాటు వాదనలు వినిపిస్తున్నారు. కృష్ణా నది ప్రవాహం, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకు 70 శాతం నీటి వాటా కేటాయించాలని కోరుతున్నామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టీఎంసీల నీటిని కేటాయించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో తాము ఏకీభవించడం లేదని, అందుకే ఫైల్ రీఓపెన్ చేసి మొదటి నుంచి వాదనలను వినిపిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అండర్ సెక్షన్ 3 రిఫరెన్స్ పై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, ఫిబ్రవరి నుంచి వాదనలు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం తుది వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఈ వాదనలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే బ్రీఫింగ్ జరిగిందని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం పూర్తిస్థాయిలో పోరాడుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## దవాఖానల నిర్వహణలో ఆ మూడే కీలకం

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** ప్రభుత్వ హాస్పిటళ్ల నిర్వాహణలో సానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ వర్కర్ల పాత్ర అత్యంత కీలకమైనదని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ మూడు వ్యవస్థలతో పాటు, పేషెంట్లకు అందించే డైట్ విధానంలో తీసుకు రావాల్సిన మార్పులు, ఆయా వ్యవస్థలను బలోపేతం చేయడానికి కొత్త పాలసీల రూపకల్పనపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సోమవారం, జూబ్లీహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, డైట్ పాలసీల్లో ఉన్న లోపాలను, ఆ లోపాల వల్ల ఎదురవుతున్న సమస్యలను డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ మంత్రికి వివరించారు. సెక్యూరిటీ టెండర్ నిబంధనల్లో సరియైన నియమాలు లేకపోవడంతో సెక్యూరిటీ గార్డులుగా వృద్ధులను, ఫిజికల్ ఫిట్‌నెస్ లేని వారిని కాంట్రాక్టర్లు నియమిస్తున్నారని.. ఈ అంశంలో మార్పు తీసుకురావాలని అధికారులు మంత్రిని కోరారు. మొత్తం సెక్యూరిటీ సిబ్బందిలో కొంత శాతం మేర ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారిని నియమించాలని, ఇందుకు అనుగుణంగా నిబంధనలు మార్చాలని అధికారులకు మంత్రి సూచించారు. సెక్యూరిటీ సూపర్‌వైజర్ పోస్ట్ ఉండాలని, ఈ పోస్టులో తప్పనిసరిగా రిటైర్డ్ ఆర్మీ పర్సన్ ఉండాలని మంత్రి ఆదేశించారు. హాస్పిటళ్లు పరిశుభ్రంగా ఉంచడంలో సానిటేషన్ సిబ్బందితో పాటు, సెక్యూరిటీ సిబ్బంది పాత్ర కూడా ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. పేషెంట్లకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించే విధంగా నూతన పాలసీ ఉండాలని అధికారులకు మంత్రి సూచించారు. పేషెంట్ కేర్ వర్కర్లుగా క్వాలిఫైడ్ పర్సన్స్ మాత్రమే ఉండాలని మంత్రి సూచించారు. ఏఎన్‌ఎం, తదితర సూటబుల్ క్వాలిఫికేషన్లు ఉన్న వారికి అవకాశం ఇవ్వాలన్నారు. పేషెంట్ కేర్ వర్కర్లలో కనీసం 60 శాతానికి తగ్గకుండా మహిళలు ఉండాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి, ఐపీఎం (ఫుడ్ సేఫ్టీ) డైరెక్టర్, డాక్టర్ శివలీల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

### లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేశారు

### మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం, సెప్టెంబర్ 23:** రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానం చెప్పడం లేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

## మేమంతా గిరిజనేతరులమే

మొదటి పేజీ తరువాయి

మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# వరద నష్టంపై రీసర్వే చేయాలి

- సాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన
- కేంద్రం ఇచ్చిన నిధులనే వాడుకుంటున్న రాష్ట్రం
- మీడియా సమావేశంలో మండిపడ్డ ఎంపీ అర్వింద్




**నిజామాబాద్, సెప్టెంబర్ 23:** కామారెడ్డిలో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సూచించారు. కామారెడ్డిలో వరద నష్టానికి ఒక్క పైసా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని గుర్తుచేశారు. మాధవనగర్, మామిడిపల్లి, అర్సపల్లి రైల్వే బ్రిడ్జిల కోసం బీజేపీ ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మూడు ప్రాంతాల్లో ఆందోళనలు చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరద నష్టం నిధులను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర వేషాలు వేస్తోందని ఎంపీ అర్వింద్ విమర్శించారు. మంగళవారం నిజామాబాద్‌లో అర్వింద్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డిలో వరద నష్టం ఇవ్వకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే చిల్లర వేషాలనూ కాంగ్రెస్ కూడా వేస్తోందని ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో టీ-పీసీసీ అధ్యక్షులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా పెండింగ్ పనులకు నిధులు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. ఆల్మట్టి పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలని ఎంపీ ధర్మపూరి అర్వింద్ సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని ధ్వజమెత్తారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని దిశానిర్దేశం చేశారు.



# కేటీఆర్‌కు అరుదైన గౌరవం

## తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ- మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (÷ఖఈ÷ూఉ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమీషన్

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ హరీష్‌రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీష్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్దపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని గుర్తు చేశారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమిషన్‌ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచామని, ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమిషన్‌ను, 1400 రూపాయలకు పెంచామని, 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపామని అన్నారు. కమిషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు- 5 వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు ప్రకటించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# చార్మినార్ వద్ద బీజేపీ బతుకమ్మ

## పాల్గొన్న బిజెపి నేత, నటి ఖుష్బూ



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, ప్రజలు, సాంస్కృతిక ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, తమిళ్‌నాడు బీజేపీ నేత, సినీ నటి కుష్బూ, మాజీ మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి పాల్గొన్నారు. చార్మినార్ ప్రాంగణంలో పూలతో అలంకరించిన బతుకమ్మ ఆడిపాడారు. బతుకమ్మ పాటల కార్యక్రమాలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, పిల్లలు సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ నృత్యం చేసి, పండుగ జరుపుకున్నారు. ఈ వేడుకల్లో కుష్బూ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# గోడకూలి తండ్రీకూతుళ్ల మృతి

**నిజామాబాద్, సెప్టెంబర్ 23:** నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గోడ కూలి తండ్రి, కుమార్తె మృతి చెందారు. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు-చేసుకుంది. ఇంటి పక్కనే ఉన్న రైస్‌మిల్ గోడ కూలి వీరు నివాసం ఉంటున్న రేకుల షెడ్డుపై పడింది. దీంతో షెడ్డులో నిద్రిస్తున్న ఇందూరు మహేష్ కుమార్, నెలల వయసు ఉన్న చిన్నారి ప్రాణాలు కోల్పోయారు. చిన్నారి తల్లి మహేశ్వరికి తీవ్ర గాయాలు కాగా.. స్థానిక ఆస్పత్రికి తరలించారు. సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి రైస్‌మిల్ గోడ పూర్తిగా తడిసిపోయి కూలినట్లు స్థానికులు చెబుతున్నారు.

# బిజెపిలో చేరిన నటుడు వరుణ్ సందేశ్ తల్లి



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** సినీనటుడు వరుణ్ సందేశ్ తల్లి డాక్టర్ రమణి భాజపాలో చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆమెకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణి మాట్లాడుతూ సమాజసేవ చేయడం అంటే తనకు చాలా ఇష్టమన్నారు. హిందుత్వం అంటే తమ కుటుంబానికి ఇష్టమని.. అందుకే భాజపాలో చేరినట్లు- చెప్పారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# వరంగల్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్

## ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,సెప్టెంబర్23:** వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వం సైన్యాధారిత ఉద్యోగులు, పింఛన్ పొందే పౌరులకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడానికి కొత్త సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ వెల్‌నెస్ సెంటర్ ని ఆమోదించింది. ఈ సౌకర్యం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్‌లకు ఉపయోగపడనుంది. అయితే, సీజీఎచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లో ప్రాథమిక క్షఉ చికిత్సలు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం, ఉద్యోగుల సంక్షేమం, సామూహిక ఆరోగ్య పరిరక్షణపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను మళ్ళీ ప్రస్తావిస్తుంది. ఇది 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' దార్శనికతకు సాక్ష్యంగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో కొత్త వెల్‌నెస్ సెంటర్ ఆమోదం పొందిన విషయాన్ని ఎక్స్ లో పోస్ట్ చేశారు కిషన్ రెడ్డి. ఈ కొత్త సౌకర్యం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుండటం, ప్రాంతీయ ఆరోగ్య రంగానికి కీలక చొరవగా ఉంటుంది.

# మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

- ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు
- రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం
- మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు



**మంచిర్యాల, సెప్టెంబర్ 23:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్టులతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్‌లో పాల్గొనకుండా చేసిందని.. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవని.. తానొచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేపట్టానని తెలిపారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించిందని ఆరోపించారు. అమృత్ స్కీంతో మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

# జీఎస్టీపై ఎనిమిదేళ్లుగా దోపిడీ

## ఇప్పుడేమో సంబరాలా: పొన్నం ఆగ్రహం



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** జీఎస్టీ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశ ప్రజలను దోచుకునేందుకే నాడు జీఎస్టీని ఆయుధంగా వాడారని, వాళ్లే పన్నులు వేసి, వాళ్లే తగ్గించి, ఇప్పుడు వాళ్లే సంబురాలు చేసుకుంటున్నారని దీనిని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదని ఆయన దుయ్యబట్టారు. మంగళవారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ 8 ఏళ్లుగా జీఎస్టీ పేరుతో పేదల రక్తం తాగి ఇప్పుడు పేదలకు లబ్ధి చేసినట్టు- బిజెపి నాయకులు బిల్డప్ ఇస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. జీఎస్టీ తగ్గింపు అంత ఎన్నికల డ్రామా అని, ఇంకా జీఎస్టీ ఫలాలు పేదోడికి అందలేదన్నారు.


# జీఎస్టీతో ముందే వచ్చిన దసరా, దీపావళి

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న రఘునందన్



**విజయవాడ, సెప్టెంబర్ 23:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025లో దసరా, దీపావళి పండుగలను జీఎస్టీ రూపంలో ముందుగానే తీసుకువచ్చారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఉద్ఘాటించారు. కొంతమంది తెలివి లేని వాళ్లు జీఎస్టీ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాళ్లందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వరస్వామిని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం ఆలయ కమిటీలు ఇంకా వేసినట్లు లేదని, త్వరలో వేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు ఎంపీ రఘునందన్‌రావు. జీఎస్టీ రూపంలో గతంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. గతంలో కాఫీ మీద కూడా జీఎస్టీ 28 శాతం ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నిండు నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. 4 స్లాబులుగా ఉండే జీఎస్టీని 2 శ్లాబులుగా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

సంపాదకీయం



# ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం!

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాల్లావేళ్లా పడి, మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్ధిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది. భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుం టున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధాలు పని చేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకి స్తున్నాయి. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది. ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు-, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చు కోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు- కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సిందూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అందుకే పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తూ వస్తున్నారు. అమెరికా తోడు వచ్చింది కనుక ఇక తమకు తిరుగులేదని భావిస్తోంది. తాజాగా ట్రంప్ తీసుకుంటున్న చర్యలు కూడా ఓ రకంగా పాక్‌కు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలుగానే చూడాలి.

# మావోయిస్ట్ పార్టీలో గందరగోళం

- మల్లోజుల లేఖపై పార్టీలో అసహనం
- పార్టీకి సంబంధం లేదని వెల్లడి
- వేణుగోపాల్‌ను ఉద్యమద్రోహిగా ప్రకటన
- ఆయుధాలు సరెండర్ చేయాలని ఆదేశం






**ఖమ్మం, సెప్టెంబర్ 23:** మావోయిస్ట్ పార్టీలో గందరగోళం నెలకొంది. అగ్రేతలు ఒక్కొక్కరే నేలకు ఒరుగుతున్నారు. పటిష్ట నాయకత్వం లేకుండా పోయింది. దీనికితోడు కోవర్ట్ ఆపరేషన్లు పార్టీ ఉనికినే దెబ్బతీస్తున్నాయి. మరోవైపు వరుస ఎన్‌కౌంటర్లు పార్టీని తుడిచి పెట్టేలా చేస్తోంది. ఆపరేషన్ కగార్‌తో నేతలను మట్టుబెడుతున్నారు. రిక్రూట్‌మెంట్ కూడా పూర్తిగా ఆగిపోయింది. ఈ క్రమంలో సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని మావోయిస్టు సీనియర్ నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి రాసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. దీంతో తేరుకున్న మావోయిస్టులు అది పార్టీ విధానం కాదని ప్రకటించింది. ఆయనను ఉద్యమద్రోహిగా ప్రకటించింది. మల్లోజులపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నా మంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేఖ విడుదల చేసిన క్రమంలో పార్టీలో గందరగోళం ఉందని అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండించింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాలరావు తమ్ముడు అవుతారు. మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతి లో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరం తరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులు కోవాలని నిర్ణయించుకుంటున్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యంలో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది.

# జీఎస్టీ అమలు పర్యవేక్షిస్తున్నాం

కేంద్ర ప్రభుత్వ వర్గాలు • అమలు చేయని వారి వివరాలు ఆరా




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి రావడంతో నిత్యావసరాల నుంచి కార్ల వరకు పన్నుల భారం తగ్గి, కొనుగోలుదార్లకు భారీగా సొమ్ము ఆదా కానుంది. జీఎస్టీ 2.0 అమల్లోకి వచ్చినప్పటికీ కొన్ని ఈ-కామర్స్ వేదికలు ఆ ప్రయోజనాలను బదిలీ చేయడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఈ ఫిర్యాదులపై ఆరా తీస్తున్నట్లు- వెల్లడించాయి. ధరల మార్పును పర్యవేక్షిస్తున్నట్లు వెల్లించింది. ఈ ఫిర్యాదులపై ఇప్పుడే స్పందించలేం. సెప్టెంబర్ 30లోగా క్షేత్రస్థాయిలో జీఎస్టీ అమలుపై నివేదిక అందనుందని పేర్కొన్నాయి. జీఎస్టీ 2.0 సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. దాంతో కిరాణా సరకులపై కుటుంబ ఖర్చులు 13శాతం తగ్గనుండగా, ఒక చిన్న కారు కొనుగోలు చేస్తే దాదాపు రూ.70,000 వరకు ఆదా కానుంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం.. స్టేషనరీ, దుస్తులు, పాదరక్షలు, ఔషధాలపై ఖర్చులు 7-12శాతంతగ్గనున్నాయి. వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఉన్న 18శాతం పన్నును తొలగించడంతో.. ఈ మేరకు ఆదా కానుంది. మొత్తం 375 రకాల వస్తువులపై జీఎస్టీ- రేట్లు- తగ్గాయి.




# ప్రతిభావంతులకు చైనా ఆహ్వానం

కెరీర్ అవకాశాలకు పెద్దపీట

**బీజింగ్,సెప్టెంబర్23:** 'అమెరికా ఫస్ట్' నినాదంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ ప్రతిభకి తలుపులు మూసేస్తుంటే.. చైనా మాత్రం స్వాగతిస్తోంది. సాంకేతిక, ఆర్థిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ ఉన్నవారికి చైనా తన దేశ ద్వారాలు తెరిచింది. నేటి ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ మార్పిడి ఎంతో కీలకమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి గువో జియాకున్ నొక్కి చెప్పారు. అంతర్జాతీయ నిపుణుల ఆవిష్కరణలకు, కెరీర్ అవకాశాలను పెంపొందించడంలో చైనా తన నిబద్ధతను చాటుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో గువో జియాకున్ మాట్లాడుతూ.. 'ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ ప్రవాహం ప్రపంచ సాంకేతిక, ఆర్థిక పురోగతికి కీలకం. మానవాళి పురోగతి.. కెరీర్ విజయం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాలకు చెందిన ప్రతిభా వంతులు వచ్చి తమ వృత్తి నైపుణ్యాలను కొనసాగించడానికి చైనా స్వాగతిస్తుంది' అని గువో జియాకున్ అన్నారు. ఇప్పటికే యువతను ఆకర్షించడానికి చైనా కె. వీసాను ప్రవేశపెట్టింది. కాగా, ఇటీ-వల ట్రంప్ హెచ్ -1బి వీసా దరఖాస్తు వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచడంతో యువత ఉపాధిపై తీవ్ర ప్రభావం పడింది. విదేశీయులు అమెరికాకు వెళ్లి ఉద్యోగం చేయాలంటేనే బెంబెలెత్తిపోయే పరిస్థితి ఏర్పడింది.

# యూదులకు రాష్ట్రపతి న్యూ ఇయర్ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** మంగళవారం యూదుల నూతన సంవత్సరమైన 'రోష్ హషానా' సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూదు సమాజానికి, ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌కి భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం యూదులందరికీ శాంతి, శ్రేయస్సు, మంచి ఆరోగ్యంతో నిండిన సంవత్సరం కావాలని ముర్మ ఆకాంక్షించారు. ఈమేరకు ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. సోమవారం ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుకి ప్రధాని నరేంద్ర మోడీ రోష్ హషానా సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విదేశాంగ శాఖా మంత్రి ఎస్. జైశంకర్ ఇజ్రాయిల్ విదేశాంగ శాఖామంత్రి గిడాన్ సార్‌కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు



- వీసా ఫీజుల పెంపుతో అమెరికాకు నష్టమే
- కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించడం ఒక ఎత్తయితే , దీనిపై దేశీయంగా, విదేశాల్లోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై టెక్ కంపెనీలు సమాలోచనలు చేస్తున్నాయి. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ మాట్లాడుతూ...ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అభిప్రయాపడ్డారు. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని శశిథరూర్ పేర్కొన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు. అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని తాను భావిస్తున్నట్లు- తెలిపారు. ట్రంప్ కూడా పట్టుదలకు పోయి సాధించేదేమీ ఉండదన్నారు. చివరగా దేశంలోనే ఆయన విర్శలకు గురికాక తప్పదన్నారు.

# ఇరాన్‌లో ఏటా పెరుగుతున్న మరణశిక్షలు

మానవహక్కుల సంఘాల ఆందోళన

**టెహ్రాన్, సెప్టెంబర్ 23:** ఇరాన్‌లో మరణశిక్షలపై అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల ఈ శిక్షలను ఇరాన్ అమలు చేయడం గమనార్హం.. గతేడాది దాదాపు 975 మందికి మరణశిక్ష అమలు చేసినట్లు- అంచనా. ఈ ఏడాది ఇప్పటికే ఆ సంఖ్య దాటిపోయిందని నార్వే కేంద్రంగా పని చేసే ఐహెచ్‌ఆర్ వెల్లడించింది. బాహ్య ప్రపంచానికి తెలిసిన దానికంటే వాస్తవానికి ఈ సంఖ్య మరింత ఎక్కువగానే ఉండవచ్చని ఐహెచ్‌ఆర్ డైరెక్టర్ మహమూద్ అమిరీ-మొగద్దాం పేర్కొన్నారు. గడిచిన వారం వ్యవధిలోనే 64 మందికి మరణశిక్ష అమలు చేసిందని, సరాసరి నిత్యం తొమ్మిది మందిని ఉరి తీసినట్లు- ఇరాన్ మానవ హక్కుల బృందం వెల్లడించింది. మొత్తంగా ఏడాది ఇప్పటికే 1000 మందికి మరణదండన అమలు చేసిందని అంచనా వేసింది. గతంలో అనేక విధాలుగా మరణదండన అమలు చేసిన ఇరాన్.. ప్రస్తుతం ఉరిశిక్ష ద్వారానే ఎక్కువగా అమలు చేస్తోందని సమాచారం. అత్యధికం జైళ్లలో చేపడుతున్నప్పటికీ.. బహిరంగ శిక్షలు కూడా చేపడుతోంది. హత్య, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అత్యాచారం, లైంగిక దాడి వంటి నేరాలకు ఈ తీవ్ర శిక్ష విధించి అమలు చేస్తోంది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సహా పలు అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థల ప్రకారం.. చైనా తర్వాత అత్యధిక సంఖ్యలో మరణదండన అమలు చేస్తున్న దేశాల్లో ఇరాన్ రెండో స్థానంలో ఉంది. బీజింగ్ ఏటా వేలాది మందికి మరణశిక్ష అమలు చేస్తుందనే వాదన ఉన్నప్పటికీ.. ఈ విషయంలో పూర్తి వివరాలు అందుబాటులో లేవు.

# పీపీపీ అంటే.. ప్రైవేటీకరణ కాదు

ఫేక్ ప్రచారంతో మెడికల్ కాలేజీలపై ప్రజలను కొందరు మభ్యపెడుతున్నారు" అని సీఎం అన్నారు. "విభజన జరిగాక.. ఏపీకి మా హయాంలో 1,819 మెడికల్ సీట్లను తెచ్చాం. 2014-19 మధ్య కాలంలో 1,212 సీట్లు వస్తే, 2024-25లో మరో 607 సీట్లు తీసుకొచ్చాం. గత పాలకులు 2019-2024 మధ్యన కేవలం 452 సీట్లు మాత్రమే తేగలిగారు. గత ప్రభుత్వం రూ.8480 కోట్లతో 17 మెడికల్ కాలేజీలను నిర్మిస్తామని చెప్పింది. ఐదేళ్లల్లో వాళ్లు పెట్టిన ఖర్చు కేవలం రూ.1,550 కోట్లు మాత్రమే. ఇది మొత్తం ఖర్చులో 18 శాతం. కూటమి అధికారంలోకి వచ్చాక.. 15 నెలల కాలంలోనే రూ.787 కోట్లు ఖర్చు పెట్టాం. ఇది మొత్తం ఖర్చులో 9 శాతం. 5 ఏళ్లలో 18 శాతం మాత్రమే ఖర్చు చేసిన వాళ్లు... ఏడాదిలోనే 9 శాతం ఖర్చు పెట్టిన మాపై నిందలేస్తున్నారు. గత పాలకుల తరహాలో కాలేజీల నిర్మాణం చేపడితే.. మరో 15 ఏళ్ల సమయం పడుతుంది. అప్పటి వరకు కాలేజీలు ప్రారంభించవద్దా..? పేదలకు సేవలు అందించవద్దా..? పార్వతీపురం కాలేజీకి అసలు టెండర్లే పిలవలేదు.. కానీ నిర్మించేశామని ప్రచారం చేసుకుంటున్నారు" అని చంద్రబాబు ఆక్షేపించారు. "గత ప్రభుత్వ విధానం ప్రకారం కన్వీనర్ కోటాలో ప్రతి కాలేజ్ లో 64 సీట్లు మాత్రమే ఉంటే.. కూటమి ప్రభుత్వం 75 సీట్లు ఇస్తోంది. అంటే గత ప్రభుత్వానికంటే.. ప్రతి కాలేజీలో 11 సీట్లు ఎక్కువగా పేదలకు అందుబాటులోకి తెస్తున్నాం. మొత్తంగా పీపీపీ విధానంలో నిర్మించే 10 కాలేజీల్లో కన్వీనర్ కోటాలో అదనంగా 110 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. మా విధానం వల్ల కన్వీనర్ కోటా సీట్లు పెరిగాయి. ఇదీ పేదలపై కూటమి ప్రభుత్వానికున్న అభిమానం, చిత్తశుద్ధి. వాస్తవాలు ఇలా ఉంటే కొందరు చౌకబారు రాజకీయాలు చేస్తున్నారు.. దుష్ప్రచారం చేపడుతున్నారు. మేం ఆ స్థాయికి దిగజారలేం. విమర్శలు చేసేవాళ్లు పీపీపీ అంటే ఏంటో తెలుసుకోవాలి. 33 ఏళ్ల తర్వాత కాలపరిమితి ముగియగానే ఆ ప్రాజెక్టు ప్రభుత్వానికి తిరిగి వస్తుంది. జేగూరుపాడు విద్యుత్ ప్రాజెక్టు కాలపరిమితి ముగిశాక ఇప్పుడు ప్రభుత్వం చేతికి వచ్చేసింది. యూపీ, ఒడిషా, ఝార[illegible]ండ్ రాష్ట్రాలు పీపీపీ పద్ధతిలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నాయి. ఇవే కాకుండా ఐఐటీ చెన్నై, ఉదయ్ పూర్, నాగపూర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు పీపీపీలోనే కొన్ని ప్రాజెక్టులు చేపట్టాయి. అంత మాత్రాన అవి ప్రైవేటీకరణ కాదు. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా పీపీపీ విధానం ప్రాచుర్యంలోకి వచ్చింది" అని ముఖ్యమంత్రి చెప్పారు "మెడికల్ కాలేజీల



నిర్మాణం పీపీపీ విధానంలో చేపట్టినా... వైద్య సేవలు ఉచితంగానే ఉంటాయి. ఔట్ పేషంట్ విభాగం సేవలు, మందులు, ఇతర ఆరోగ్య సేవలు అన్నీ ఉచితమే. ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్సలు, పీఎం ఆయుష్మాన్ భారత్ వైద్య సేవలు ఉచితంగానే అందుతాయి. పీపీపీ విధానం వల్ల మౌళిక సదు-పాయాలు పెరుగుతాయి... నాణ్యమైన వైద్య సేవలు అందుతాయి... సామర్థ్యం పెరుగుతుంది. దీంతో పాటు ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు వస్తుంది. ఇలాంటి వాస్తవాలను దాచిపెట్టి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. ప్రజారోగ్యం విషయంలో... వైద్యపరమైన మౌళిక సదు-పాయాల కల్పనలో ఓ ప్రణాళిక ప్రకారం కూటమి ప్రభుత్వం వెళ్తోంది. మెడికల్ కాలేజీల విషయంలో కొందరు దుష్ప్రచారం చేస్తూ రచ్చ చేస్తున్నారు. ట్రైబల్ యూనివర్శిటీని సాలూరుకు మార్చినప్పుడు మేమేమీ అభ్యంతరం పెట్టలేదు. అక్కడే ఆ యూనివర్శిటీ నిర్మాణం పూర్తి చేస్తాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## 120 ఏళ్లలో తినాల్సింది 40 ఏళ్లలోనే లాగించేస్తున్నాం

**అమరావతి :** వైద్యారోగ్యశాఖపై చర్చకు సమాధానం ఇచ్చిన సందర్భంగా సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో నవ్వులు పూయించాయి. మనిషి సగటు-వయసు 120 ఏళ్లు.. కానీ, 40 ఏళ్లలో 120 ఏళ్లకు తినాల్సిన ఆహారాన్ని తినేస్తున్నాం. అది మీక్కూడా వర్తిస్తుంది అధ్యక్షా.. అంటూ ఉపసభాపతి రఘురామకృష్ణను ఉద్దేశించి చంద్రబాబు నవ్వుతూ వ్యాఖ్యానించారు. దీంతో ఎమ్మెల్యేలతో పాటు- ఉపసభాపతి సైతం నవ్వులు చిందించారు. అనంతరం చంద్రబాబు ప్రజారోగ్యంపై కీలక ప్రసంగం చేశారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య డేటా ప్రభుత్వం వద్ద ఉండేలా చర్యలు చేపడుతున్నాం. రెండో బిడ్డని వద్దనుకొనేవారు క్రమంగా పెరుగుతున్నారు. ప్రతి ఒక్కరికీ 41 రకాల వైద్య పరీక్షలు చేయించి హెల్త్ రికార్డు నమోదు చేస్తాం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ రూ.2.5లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తున్నాం అని సీఎం తెలిపారు. 'ఆహారమే ఔషధం.. వంటశాలే ఫార్మసీ' అనేది ప్రతిఒక్కరూ పాటించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అనారోగ్య కారణాలతో ప్రధాని మోదీ, తాను ఎప్పుడూ సెలవు తీసుకో లేదన్నారు. కావాల్సిన దానికంటే ఎక్కువ తినేయడం వల్లే అనారోగ్యాలు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ జీవన విధానం మార్చుకోవాలి. పంచదార, ఉప్పు, వంట నూనెలను వీలైనంత వరకు తగ్గించుకోవాలి. ప్రశాంతంగా జీవించడం 8గంటలు నిద్రపోవడం అందరికీ తప్పనిసరి. ఆస్పత్రుల్లో చికిత్సకంటే రూమ్‌ల ధరలు ఎక్కువగా పెరిగిపోయాయన్నారు. 'కొందరు ఫిజికల్‌గా కనబడరు. కానీ, ఆరోగ్య సమస్యలుంటాయి. నేను 1997లో పోలీసులను చూసి ఎవరికైనా పొట్ట ఉంటే వెంటనే వెళ్లి వ్యాయామం చేయాలి.. ఇంకోసారి ఇలా కనిపిస్తే వదిలిపెట్టనని చెప్పేవాణ్ని. చాలా మంది వైద్యులూ పేషెంట్లే. వారికి ఉండే నాలెడ్జ్‌ని వేరేవాళ్లకు షేర్ చేస్తారు తప్ప ఆచరించని వారు ఉంటారు. ఎమ్మెల్యేలు ముందు ప్రాక్టీస్ చేయండి. పోషకాహారం మితంగా తినండి. ఎక్కువ రోజులు ఆనందంగా ఉండండి. బతికినంత కాలం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేదే నా కోరిక. ఇంటికి వెళ్లి ఆనందంగా నిద్రపోండి. ఉదయం ఎన్ని పనులు ఉన్నా.. 45 నిమిషాలు లేదా గంట పాటు- యోగా, వ్యాయామమైనా చేయండి. హార్డ్ వర్క్‌వద్దు. స్మార్ట్ వర్క్ చేయండి. ఇప్పుడంతా వర్చువల్. చేసే పని పాజిటివ్‌గా చేయండని సూచించారు. సభలో సీఎం ప్రసంగం అనంతరం ఉపసభాపతి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ.. భగవంతుడు ఇచ్చిన 120 ఏళ్ల ఆయుర్దాయం దిశగా ఆరోగ్యాంధ్రప్రదేశ్ తప్పకుండా ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. నాకు ఇచ్చిన సూచనల్ని కూడా తప్పకుండా పాటిస్తా. కాకపోతే కొంచెం ఆలస్యంగా చెప్పారు. మా అచ్చెన్నాయుడు గారు, నేను పాటిస్తాం అని సరదాగా అన్నారు. అనంతరం ఉపసభాపతి సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు.

## తల్లికి వందనపై మండలిలో వాడీవేడి చర్చ

మొదటి పేజీ తరువాయి

ఉంటే అంతమందికీ రూ.15వేలు ఇస్తోందని లోకేశ్ వివరించారు. పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ వర్కర్లకు తల్లికి వందనం వర్తించట్లేదని మండలి చైర్మన్ అడిగారు. అందరికీ వర్తించేలా జీవో లేదా మెమో ఉందా అని మంత్రిని ప్రశ్నించారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు తల్లికి వందనం వర్తించేలా జీవో ఉందంటూ జీవోలోని అంశాన్ని ఛైర్మన్‌కు చదివి వినించారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు తమకూ వర్తింపచేయాలనే వినతి ప్రభుత్వ పరిశీలనలో ఉందని.. చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇకపోతే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంత్రిగా అన్ని అంశాలు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. వైకాపా హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందిగాక.. మాపై విమ-ర్శలా? అని వైకాపా సభ్యులను లోకేశ్ నిలదీశారు. గత ప్రభుత్వ పాలనలో ఏ ఏడాది ఎంత బకాయి పెట్టారో అందరికీ తెలుసన్నారు. సభలో తాను పరుష వ్యాఖ్యలు చేసినట్లు- బొత్స చేసిన విమర్శలు అవాస్తవమన్నారు. అలా తాను ఏం మాట్లాడానో చెప్పాలన్నారు. బొత్స సీనియార్టీని గౌరవిస్తానని.. తప్పుడు ప్రచారం చేయొద్దని లోకేశ్ హితవు పలికారు. శాసనసభ సమావేశాలకు దూరంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ... శాసన మండలిలో మాత్రం ప్రభుత్వాన్ని నిలదీస్తోంది.. దీంతో, మండలిలో కూటమి వర్సెస్ వైసీపీగా మారింది పరిస్థితి.. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. సమాజంలో మార్పు రావాలంటే నైతిక విలువలు పెంపొందాలి అన్నారు.. ప్రభుత్వం చాగంటి కోటేశ్వరరావు సలహాదారుగా పెట్టుకున్నాం.. ఆయన రాసిన పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు అందిస్తున్నాం.. ఆయన ఒక్క రూపాయి జీతం, ఇతర సౌకర్యాలు ఏమీ తీసుకోకుండా పనిచేస్తున్నారని వెల్లడించారు.. ఎస్సీ, బీసీ విద్యార్థులకు విడిగా క్లాసులు పెట్టామన్న సమాచారం ఉంటే ఇవ్వండి.. చర్యలు తీసుకుంటాం అన్నారు మంత్రి లోకేష్.. అయితే, సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలకు పొంతన లేదని విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు.. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై ప్రశ్న అడిగాం.. ఫీజుల నియంత్రణ కోసం కమిటీ- వేస్తున్నామా? లేదా? అని అడిగాం.. ఆర్టీఈ యాక్ట్ గురించి తీసుకున్న చర్యలేంటి అని ప్రశ్నించారు బొత్స.. అయితే, నేను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలన్నారు. ప్రభుత్వం 50 వేల మంది



పిల్లలకు ఆర్టీఈ ప్రకారం విద్యను అందించాం అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.. శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానాన్ని మండలి ఛైర్మన్ తిరస్కరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై వైఎస్సార్‌సీపీ చర్చకు పట్టుబట్టింది. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై మంత్రి నారా లోకేష్ అబద్ధపు వ్యాఖ్యలను ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. మేం బకాయి పెట్టినట్లు- లోకేష్ చేస్తున్న వ్యాఖ్యలు అవాస్తవం అని బొత్స మండిపడ్డారు. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్‌కు మండలి వివక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య వాగ్వివాదం జరిగింది. సభలో సీనియర్, జూనియర్ అనే తేడాలు ఉండవు. ఎవరైనా సభా మర్యాదలు పాటించాలి. కొన్ని పరుష పదాలు వాడకూడదు.. కొన్ని నేర్చుకోండి. మంత్రి లోకేష్ చెప్పినట్లుగా మేం బకాయిలు పెట్టామన్నది అవాస్తవం. చర్చకు రండి మేము సిద్ధంగా ఉన్నాం. సభను తప్పుదోవ పట్టించి ప్రజలు మభ్య పెడితే కుదరదని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో అవుట్ సోర్సింగ్ వర్కర్లకు పథకం అమలు అయ్యింది.. వారికి ఇప్పుడు నిలిపివేశారు.. వారికి అమలు చేసే అవకాశం ఉందా? అంటూ మండలి ఛైర్మన్ మోషేన్ రాజు.. మంత్రి లోకేష్‌ను అడిగారు మున్సిపాలిటీల్లో పనిచేసే వర్కర్స్ జీతాలు 12 వేలు.. రూరల్ ప్రాంతంలో 10 వేల కంటే తక్కువ ఉన్నవారికి పథకం వర్తిస్తుందని మంత్రి లోకేష్. సమాధానమిచ్చారు. మున్సిపాలిటీలో 18 వేలు వేతనం ఉంది.. మీరు 12 వేలు నిబంధన పెడితే పథకం ఏ విధంగా వాళ్లకు అందుతుందంటూ మండలి ఛైర్మన్ ప్రశ్నించారు. దీంతో పరిశీలిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. తల్లికి వందనంపై చర్చలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, బొమ్మి ఇజ్రాయేలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యార్థుల కోసం అమ్మఒడి కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వం దాన్ని కాపీ కొట్టి తల్లికి వందనం అని పేరు పెట్టారు. 67 లక్షల మందికి విద్యార్థులకు పథకం ఇస్తామని 54 లక్షల మందికి మాత్రమే ఇచ్చారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు.. రెండో ఏడాది అరకొరగా ఇచ్చారు. నిబంధనల పేరుతో అనర్హుల సంఖ్యను పెంచారు. కరెంట్ బిల్లు 300 దాటినా పథకం కట్ చేశారని అన్నారు. ఇకపోతే శాసన మండలి నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. హోంమంత్రి వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

**అమరావతి :** ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర పడింది. మంగళవారం సభలో ఎస్సీ వర్గీకరణ బిల్లున సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు ప్రవేశపెట్టగా దీనిపై ఎమ్మెల్యేలు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాబట్టే రాష్ట్ర మంతటా ఎస్సీలు ఆనందంగా ఉన్నారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. కర్ణాటక నుంచి గ్రూప్ ఆఫ్ టీ-మ్ ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేశారని చెప్పారు. వర్గీకరణ దేశ వ్యాప్తంగా మొదటి సారి ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు పరిచిన ఘనత చంద్రబాబు ది అని ఎమ్మెల్యే కొనియాడారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తరవాత డీఎస్సీలో ఎస్సీలోని అన్ని కులాలకు ఉద్యోగాలు రావటం సంతోకరమని హర్షం వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రి జగన్ ఎస్సీ వర్గీకరణ అసంభవమని అన్నారని మడకశిర ఎమ్మెల్యే గుర్తు చేశారు. 36 లక్షల ఐసీఎల్ నిర్మించి మాన్యువల్ స్కావేంజర్ అన్న దానికి అర్థం లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు ది అని పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు కొనియాడారు. 12 కులాలు గ్రూప్ 1, 18 కులాలు గ్రూప్2, 26 కులాలు గ్రూప్ 3లో చేర్చి 200 పాయింట్‌లతో ఇంటర్నల్ రోస్టర్ సిస్టమ్ ఏర్పాటు- చేసినా రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని అన్నారు. 17 వేల ఉద్యోగాల మొదటి సారిగా ఇంట్లర్నల్ రిజర్వేషన్ రోస్టర్ సిస్టాన్ని అమలు పరిచి దళితులలో ఓ విశ్వాసాన్ని నింపిన చరిత్ర నారా లోకేష్ ది అని చెప్పుకొచచ్చారు. చర్చ తర్వాత ఎస్సీ వర్గీకరణ బిల్లును సభ ఆమోదం తెలిపింది.

## ఏపీకి పెట్టుబడుల వెల్లువ...

మొదటి పేజీ తరువాయి



ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో 'ఆర్థిక ఉగ్రవాదం' నడిచిందని, ప్రభుత్వ విధానాల కొనసాగింపు లేకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ కల్పన, విశాఖ స్టీల్ ప్లాంట్ భవిష్యత్తుపై శాసనమండలిలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఆయన సవివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మండలి ఏకగ్రీవంగా ఆమోదించింది.

### ఐదేళ్లు.. ఆర్థిక ఉగ్రవాదం

2019లో ప్రభుత్వం మారిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నదని లోకేశ్ ఆరోపించారు. "ఏకపక్షంగా పీపీఏలను రద్దు చేయడం, పరిశ్రమలను వేధించడంతో రాష్ట్రంలో ఆర్థిక అనిశ్చితి ఏర్పడింది. దీన్ని చూసి ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు మోహన్ దాస్ పాయ్ వంటి వారు సైతం ఇది 'ఎకనామిక్ టెర్రరిజం' అని వ్యాఖ్యానించారు. అమర్ రాజా వంటి సంస్థను కాలుష్యం పేరుతో వేధించి, పక్క రాష్ట్రానికి తరిమేశారు. దీనివల్ల రాష్ట్రం రూ.10,000 కోట్ల పెట్టుబడితో పాటు, పదివేల ఉద్యోగాలను కోల్పోయింది. లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జాకీ వంటి ఎన్నో సంస్థలు ఏపీని వదిలి వెళ్ళిపోయాయి. సింగపూర్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసి దేశ పరువు తీశారు" అని లోకేశ్ విమర్శించారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కీలక తీర్మానం

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరగదని మంత్రి లోకేశ్ సభకు హామీ ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు చొరవ తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తు ఉజ్వలంగా ఉందని, యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు.

## వారసత్వంగా అనారోగ్య వ్యవస్థ వచ్చింది

మొదటి పేజీ తరువాయి



ఉండదని మంత్రి స్పష్టం చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. పీపీపీ విధానంలో వాళ్లు కాలేజీ నిర్మించి 33 ఏళ్ల తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారని తెలిపారు. ప్రైవేటీకరణకు పీపీపీకి తేడా తెలియకుండా వైసీపీ మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచితంగా ఓపీ, 70 శాతం పడకలు ఎన్టీఆర్ వైద్య సేవకు ఉచితంగా కేటాయించాలన్నారు. పీపీపీ విధానంలో నిర్మించిన కాలేజీలపై ప్రభుత్వమే అజమాయిషి చేస్తుందని వెల్లడించారు. జాతీయ హెల్త్ మిషన్ కింద 40 కార్యక్రమాలకు రూ.100 కోట్లు- కేంద్రం ఇన్సెంటివ్‌లు వచ్చాయని తెలిపారు. డాక్టర్ల అ-టె-ండెన్స్ 8 శాతం పెరిగిందని వెల్లడించారు. క్యాన్సర్‌కు ముందస్తు పరీక్షలు నిర్వహించి వ్యాధినిర్ధారణ నిర్వహిస్తున్నామని సభలో మంత్రి తెలియజేశారు. మౌళిక సదుపాయాల కోసం గత ప్రభుత్వం ఏమీ చేయలేదని విమర్శించారు. కాంప్రహెన్సివ్ క్యాన్సర్ సెంటర్ కర్నూలు, కడప, విశాఖలో, గుంటూరులో ఏర్పాటు- చేశామన్నారు. 30 పాయింట్స్ యాక్షన్ ప్లాన్ తీసుకొచ్చి ఎక్కడికక్కడ ఆడిట్ చేస్తున్నామన్నారు. యూనివర్సియల్ హెల్త్ కేర్ సెంటర్ ను తీసుకువస్తున్నామని చెప్పారు. బీపీఎల్, ఏపీఎల్ కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా వైద్యం అందిస్తున్నామని అన్నారు. అబద్దాలు చెప్పడమే అలావాటుగా మారిన పార్టీ వైసీపీ అంటూ సత్యకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గొడ్డలి పోటును గుండెపోటుగా చిత్రీకరించిన వారు మెడికల్ కాలేజీలను అమ్మేస్తున్నారని అంటున్నారని ఫైర్ అయ్యారు. నాలుగు సంవత్సరాల్లో రూ.8,420 కోట్లు- ఖర్చు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం రూ.1550 కోట్లు- మాత్రమే ఖర్చు చేసిందని వివరించారు. రూ.1550 కోట్లు- నబార్డు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ ఫండ్స్ దీనిలో ఉన్నాయన్నారు. సంవత్సరానికి రూ.387 కోట్లు- ఖర్చు చేశారని.. ఇదే విధంగా జరిగితే 18 సంవత్సరాలు పడుతుందని తెలిపారు. ఐదు కాలేజీల్లో తరగతులు కూడా జరుగుతున్నాయని జగన్ అంటు-న్నారని.. మీ వాదనలో నిజం ఉంటే సభకు రావాలని... వచ్చి చర్చలో పాల్గొనాలని సవాల్ చేశారు. పార్వతీపురం భూమిని సేకరించకుండానే మెడికల్ కాలేజీ కట్టేశాం అంటున్నారని అన్నారు. పీపీపీ మోడ్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పారు. యాజమాన్య హక్కు తమ వద్దే ఉంటుందన్న వారు ఇచ్చేది కేవలం లీజు మాత్రమే అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మేము వస్తే ఈ కళాశాలల నిర్మాణం రద్దు చేస్తా అని ఎలా అంటారు.. ఈ రాష్ట్రమేమైనా మీ జాగీరా మీరేమైనా పాలేగాళ్లా. చంద్రబాబు, వాజ్ పాయ్ గారితో కలిసి అధికారంలో ఉన్నప్పుడు 17 మెడికల్ కాలేజీలు తెచ్చారు. గతంలో ఎన్డీయే హయాంలో నిత్యం ఢిల్లీ వెళ్ళి కాలేజీలు కావాలని అడిగేవారు. మీరు ఎప్పుడైనా కళాశాలలు కావాలని అడిగారా. చంద్రబాబు నాయుడు వాడారు కనుక ప్రజా వేదికను కూల్చారు. కానీ మేము మాత్రం పులివెందులలోని మెడికల్ కాలేజీని పూర్తిచేశాం' అని వెల్లడించారు. మెరుగైన నిర్వహణ కోసమే కొత్త వైద్య కళాశాలను పీపీపీ విధానంలో ఏర్పాటు- చేసినట్లు- మంత్రి తెలిపారు. యూపీతో పాటు- నాలుగైదు రాష్ట్రాల్లో వైద్య కళాశాలలు పీపీపీ విధానంలో ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా తాము చూసుకోవాలన్నారు. జగన్ హయాంలో ఏడాదికి రూ. 300 కోట్లు- మాత్రమే వైద్య కళాశాల కోసం ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. పులివెందుల వైద్య కళాశాలకు కూడా సరిగ్గా నిధులు కేటాయించి ఖర్చు చేయలేదని తెలిపారు. జాతీయ వైద్య మండలి పులివెందుల కాలేజీకి అనుమతి నిరాకరించిందన్నారు. జగన్ హయాంలో ప్రభుత్వ వైద్య కాలేజీల్లో పేమెంట్ సీట్లు- పెట్టారని.. మేనేజ్మెంట్ కోటా, ఎన్ఆర్ఐ కోటా పెట్టి ఎంబీబీఎస్ సీట్లు- అమ్మాలని చూసింది జగన్ మాత్రమే అంటూ ఫైర్ అయ్యారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు పీపీపీ విధానం వ్యతిరేంచటం సిగ్గుచేటని అన్నారు. దీనిపై చర్చించటానికి తాము సిద్ధంగా ఉన్నా... జగన్ అసెంబ్లీకి రావటం లేదన్నారు. పేదలకు వైద్య విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది కల్లా నాలుగు వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో అందుబాటు-లోకి తెస్తామన్నారు. టెండర్ ప్రక్రియను పారదర్శకంగా చేస్తున్నామన్నారు మంత్రి. కావాలంటే వైసీపీ వాళ్లు వచ్చి టెండర్లు వేయవచ్చని తెలిపారు. వైసీపీ వాళ్లు వైద్య కళాశాలల వద్దకు వెళ్లి సెల్ఫీలు తీసుకుంటు-న్నారని.. కేవలం కాలేజీ భవనాలు నిర్మించిన పులివెందులకు మాత్రం వెళ్లి ఫొటోలు దిగారన్నారు. భవనాలు లేని బాపట్ల, పార్వతీపురం వంటి ప్రాంతాలకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. నాలుగేళ్లు కాదు నలభై ఏళ్ల తర్వాత కూడా జగన్ వచ్చేది లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలో ఒక్క కాలేజ్ కూడా రాలేదని జగన్ అవినీతి పత్రికలో వార్తలు రాస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో 2004 ముందు 9 కాలేజీలు, 2014లో 6 కాలేజీలు వచ్చాయని తెలియజేశారు. జగన్ హయాంలో కేంద్రం నుంచి నిధులు వచ్చినా కాలేజీలు కట్టలేదన్నారు. 22 వేల 575 ఉచిత సీట్లు- చంద్రబాబు హయాంలో వచ్చాయని గుర్తుచేశారు. గుంటూరు, కాకినాడ కాలేజీల్లో చదివిన వారు ఇప్పుడు తమ డబ్బులతో కాలేజీలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని... రాబోయే రెండేళ్లలో 9 కాలేజీలు అందుబాటు-లోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. వెనకబడిన ప్రాంతాల ప్రజలకు మంచి వైద్యం అందిస్తామని సభలో మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

24-09-25 Samayam_Layout 1 9/24/2025 3:02 AM Page 6



# ఎర్రవల్లి గ్రామంలో ఘనంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 23 :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి.పురోహితులు హరీష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారి దుర్గాదేవి శరన్నవరాత్రులు ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని సభ్యులు తెలిపారు.10 మంది అమ్మవారి దీక్ష తీసుకోవడం జరుగుతుందని,ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జరిగిందని,భక్తులు వారి అదృష్టాన్ని,అమ్మవారి కృపా కటక్షాన్ని పొందగలరని దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**కొత్తపల్లి మండలం, సెప్టెంబర్,23-09(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలో కొత్తపల్లి,కిషన్ నగర్ కు చెందిన వారు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో మంగళవారం దాదాపు 20 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి..మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీలో కష్టపడే వాళ్లకు గుర్తింపు ఉంటుందని అన్నారు.. వచ్చేనెల స్థానిక సంస్థ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## కలెక్టర్ ఆదేశాల మేరకు సద్దుల బతుకమ్మ సంబరాలను జరుపుకోవాలి

- మద్దూరు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



**మద్దూరు మండలం, సెప్టెంబర్,23-09(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ సంబరాలను 23.09.2025నుండి 30.09.2025 వరకు చేయవలసిందిగా కోరినారు అందుకుగాను నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశానుసారం కమిషనర్ కొడంగల్ నియోజకవర్గం మద్దూర్ మున్సిపాలిటీలో విలీనమైనటువంటి ఆరు గ్రామాలలో బతుకమ్మ సంబరాలను చేయవలసిందిగా కోరారు. అందుకుగాను ఆరుగురు పంచాయతీ సెక్రెటరీలను , బుక్ కీపర్లు తో సమావేశం ఏర్పాటు చేసుకొని ఆరు గ్రామాలలో లైట్లను ఏర్పాటు చేసి సద్దుల బతుకమ్మ రోజునా బతుకమ్మ సంబరాలను చేయవలసిందిగా మద్దూరు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ప్రజలకు కోరడం జరిగింది.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన అడిషనల్ డీసీపీ ( అడ్మిన్ ) రామానుజం



**ఖమ్మం , సెప్టెంబర్ 23 :( సమయం న్యూస్ ) :** అడిషనల్ డీసీపీ ( అడ్మిన్ ) గా బాధ్యతలు చేపట్టిన బి. రామానుజం మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు . జిల్లా కలెక్టర్ కు పూల మొక్కను అందజేశారు.

# వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

- త్వరలో 6 కోట్ల రూపాయలతో చిటికలు ముత్తంగి నూతన కాలనీలలో డ్రైనేజ్ పనులు
- జాతీయ రహదారి నుండి విజేత కాలనీ వరకు నూతన సిసి రోడ్డు
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, సెప్టెంబర్ 23,(సమయం న్యూస్) :**పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పడిన కాలనీలలో వరదనీరు మూలంగా ఏర్పడుతున్న సమస్యకు శాశ్వత ముగింపు పలుకుతూ అతి త్వరలో ఆరు కోట్ల రూపా యలతో బాక్స్ డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభిం చబోతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు తెలిపారు. మంగళవారం ముత్తంగి పరిధిలోని విజేత కాలనీ, చిట్కుల్ పరిధిలోని ఓడిఎఫ్ కాలనీ, రమణయ్య ఎంక్లేవ్, నాగార్జున కాలనీ, రాధమ్మ కాలనీ, బాలాజీ నగర్, బృందావన్ కాలనీ, రాయల్ కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ స్వయంగా పర్యటించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. స్వయంగా ప్రజలను కలిసి వారి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ముత్తంగి, ఇస్నాపూర్ చెరువుల నుండి అలుగులు పారుతూ జాతీయ రహదారి మీదుగా ప్రవహిస్తున్న నీటిని కాలనీలలోకి వెళ్లకుండా నూతన బాక్స్ డ్రైనేజీ ద్వారా చిన్న వాగు లోకి పంపించడం జరుగుతుందని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న నూతన కాలనీలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇస్నాపూర్, ముత్తంగి చిట్కుల్ గ్రామాల పరిధిలో ఇటీవల పదుల సంఖ్యలో నూతన కాలనీలు ఏర్పాటయ్యాయని, వాటిలోనూ మౌలిక వస్తువుల కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ముత్తంగి పరిధిలోగల ఎంక చెరువు సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని.. 29వ తేదీన జరగనున్న బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువు ప్రాంగణంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను రెండు రోజుల్లో తొలగించాలని అధికారులను ఆదేశించారు. గుర్రపు డొక్క తొలగింపు యంత్రాన్ని వెంటనే పంపించాలని హెచ్ఎండిఏ ఉన్నత అధికారులకు సూచించారు. జాతీయ రహదారి విస్తరణ పనుల మూలంగ గత కొన్ని నెలలుగా ముత్తంగి గ్రామ పరిధిలోని వివిధ కాలనీలకు మంచినీటి సరఫరా ఆగిపోయిందని.. వెంటనే మంచినీటి పైపులైన్ల పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని నేషనల్ హైవేస్ డి ఈ రామకృష్ణ ను ఆదేశించారు. పటాన్చెరు నుండి రుద్రారం వరకు జాతీయ రహదారిపై వరదనీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. ముత్తంగి గ్రామ పరిధిలోని విజేత కాలనీలో అతి త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ఎజెండా అని.. వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తెలిపారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం , సెప్టెంబర్ 23: ( సమయం న్యూస్ )**

మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై చర్చ జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో వైద్యాధికారుల సహకారంతో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని, డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు. అటవీశాఖ అధికారులు, వారి పరిధిలోని అటవీ భూము లను పరిశీలించి, గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే, ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచనలు జారీ చేయడం జరిగింది. ఇంటర్ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగ వల్ల కలిగే నష్టాలపై ఈ వారంలో ప్రణాళికలు రూపొందించాలని, యువత, విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అని అన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటదశలోనే కట్టడి చేయాలని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లు, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. అదనంగా, యువతలో రక్తదానం అవగాహన కల్పించి రక్తదాన శిబిరాలు, అనీమియ పరీక్షలు నిర్వహించమని, నర్సింగ్, శిక్షణ ద్వారా యువతకు మార్గనిర్దేశం చేయాలని, మాదకద్రవ్య నియంత్రణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, యంత్ర పరికరాలు సమకూర్చేందుకు అవసరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, ఇంటర్మీడియట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంట సాగు వివరాలు నమోదు చేసుకోవాలి

● ఏవో నరేష్.



**రాయపోల్, సెప్టెంబర్ 23:**ఈ వానాకాలం-2025 సీజన్లో సాగు చేసిన పంటల వివరాలను సర్వే నెంబర్ల ప్రకారం ప్రత్తి పంట ఈ నెల 25లోపు,అలాగే మొక్కజొన్న పంట 31లోపు ఆన్లైన్లో నమోదు పూర్తి చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారి నరేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామ లో ప్రత్తి పంటల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు సాగు చేసిన ప్రతి రైతులకు సంబంధించిన వివరాలను ఆన్లైన్లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు.అలాగే వరుసగా కురుస్తున్న వర్షాల వలన పండు ఆకులు వేసి ఎర్రబడే అవకాశం ఉంది. అందువల్ల ప్రతి పంటను సాగు చేసే రైతులు 13-0-45 ఒక ఎకరానికి ఒక కేజీంఫార్ములా 4 ఒక కేజి ఎకరానికి కలిపి పిచికారి అలా చేసినట్లయితే పంట ఏపుగా పచ్చగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మార్గం మధ్యలోనే ప్రసవం-తల్లి, శిశువు సురక్షితం



**కామారెడ్డి, సెప్టెంబర్ 23 (సమయం న్యూస్):**కామారెడ్డి బతుకమ్మకుంటకు చెందిన పి. సుమలత (20) W/o పవన్ కళ్యాణ్ మొదటి కాన్పు కోసం బాన్సువాడ మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యింది. లోపల ఉన్న బిడ్డ మేకోణియం (మల విసర్జన) చేసినట్టు ఆసుపత్రి సిబ్బంది గుర్తించి, మెరుగైన చికిత్స కోసం నిజామాబాదు గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు.అంబులెన్స్లో నిజామాబాదుకు తరలిస్తున్న సమయంలో సుమలతకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ సందర్భంగా ఈఆర్సిపి వైద్యుడు డాక్టర్ శివ సూచనల మేరకు 108 సిబ్బంది మార్గం మధ్యలో వాహనం ఆపి సాధారణ ప్రసవం నిర్వహించారు. దీంతో సుమలత పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.తల్లి, శిశువును సురక్షితంగా నిజామాబాదు గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. 108 సిబ్బంది ఈ.ఏం టి .ప్రసాద్, పైలట్ సుభాష్ తక్షణ చర్యలతో సురక్షిత ప్రసవం జరగడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

## రైతులు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.



**వికారాబాద్, సెప్టెంబర్,23-09(సమయం న్యూస్) :** మంగళవారం కలెక్టరెట్ సమావేశం హాలు నందు పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ముందస్తు చర్యల్లో బాగంగా అన్ని రకాల ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లా లో సుమారుగా 2లక్షల 46 వేల 725 ఎకారాలలో పత్తి సాగు ఐనదని, 2 లక్షల 68 వేల 282 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 2025-26 సం, సీజన్ పత్తి కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లులు వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఆదేశించారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమానికమని, రైతులందరు తమ బ్యాంకు అకౌంట్ ఖాతా లను ఆధార్ తో అనుసంధానం చేసికునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఆన్ లైన్ లో ఫీడు కాని రైతుల లిస్టు కు ఏ ఇ ఓ సర్టిఫై చేస్తే ఆన్ లైన్ ధృవీకరణ ఇవ్వాల్సి ఉంటుందని, నకిలీ ధృవీకరణ సర్టిఫికేట్ లు జారి చేస్తే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం గ్రేడ్ వన్ కు మద్దత్తు దర రూ 8110 /-లు ,గ్రేడ్ -2 రకానికి రూ 7710 /- ప్రతి క్వింటాలు కు మద్దత్తు దర నిర్ణయించడం జరిగిందన్నారు.ప్రతి పత్తి మిల్లు వద్ద ముందస్తు గా తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, తూనికలు కొలతల శాఖ అధికారులకు ఆదేశించారు. అగ్ని ప్రమాధాలు సంభావించకుండ ఫైర్ శాఖ ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ సమస్యలు తలేత్త కుండా జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ, పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 14 జిన్నింగ్ మిల్లుల నుండి, సి.సి.ఐ. ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు ప్రారంభమవుతుందన్నారు.అన్ని శాఖ ల అధికారులు రైతుల కోసం పని చేయాలన్నారు.సమావేశం లో అడిషనల్ ఎస్ పి రాము నాయక్, అసిస్టెంట్ మేనేజర్ సి సి ఐ ప్రజక్త , మార్కెటింగ్ అధికారి సారంగపాని, వ్యవసాయ అధికారి రాజా రత్నం ,మార్కెట్ కమిటి చైర్మెన్లు, కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు విద్యుత్,రవాణా పోలీస్, అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలకా రియల్ వ్యాపారుల కోసమా!

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్వాణపై పోలీసులకు ఫిర్యాదు..!
- ఎమ్మెల్యే ఓఎస్ డి ఎక్కడ..?
- బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్.



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 23 :** ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు కోసం సమావేశాలు పెట్టవలసిన చోట రియల్ వ్యాపారులు సమావేశాలు ఏర్పాటు చేస్తే ఎమ్మెల్యే ఓ ఎస్ డి ఏం చేస్తున్నట్లుని బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్ ప్రశ్నించారు.

మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దుర్వినియోగంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రియల్ వ్యాపారులు సమావేశాలు ఏర్పాటుచేస్తున్నారని వాటిని చూసి ఎమ్మెల్యే ప్రత్యేక అధికారి ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన ప్రశ్నించారు. పట్టణంలో ముట్రాజ్ పల్లి రోడ్డు లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల సమావేశాలకు వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అలాంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు చర్యలు తీసుకోకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఎమ్మెల్యే మినహా ఇతరులు ఎవరు సమావేశాలు ఏర్పాటు చేయకూడదని గతంలోనే తాము ఫిర్యాదు చేశామని ఆయన గుర్తు చేశారు. జన్మదిన వేడుకలు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల సమావేశాలకు వాడుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, సిద్దిపేట జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్ మడుగురి నరసింహ ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బీజేపీ కార్యదర్శులు చిక్కుడు ప్రసాద్ పంజాల శివకుమార్ గౌడ్, బిజెపి నాయకులు మంద వెంకట్, కాళ్ల సాయికుమార్, బత్తిని నరేష్, శివలింగు బాలరాజ్, తుప్పతి నరేష్, చిక్కుడు సాయి, కోటే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గి పాలవుతున్న బాల కార్మికులు.

- చట్టాలు యాజమాన్యాలకు చుట్టాలు...
- గ్రామీణ. పట్టణ స్థాయిలో విద్య రాని బాల కార్మికులు...



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 23 సమయం న్యూస్. :** బాల కార్మికులు ఆదాయం కోసం పనిచేసే 18 సంవత్సరాల సాధారణ పాఠశాలలో చేరి చదువుకోవాల్సిన వయసు సామర్థ్యానికి ఆటంకం కలిగించే మానసికంగా, శారీంకంగా, సామాజికంగా, నైతికంగా హాని కలిగించే ఈ విధమైన పని ద్వారా పిల్లల శ్రమ దోపిడీ చేయడాన్ని బాల కార్మికుల వ్యవస్థ. ప్రపంచవ్యాప్తంగా బాల కార్మికుల చట్టంచేసి ఇటువంటి దోపిడీని నిషేధించారు, అయినప్పటికీ ఈ చట్టాలు పిల్లలందరి పనిని బాల కార్మికులుగా పరిగణించవు. మినహాయింపులలో బాల కళాకారుల పని, కుటుంబ విధులు, పర్యవేక్షించబడిన శిక్షణ అమిష్ పిల్లలు, అలాగే అమెరికాలోని స్వదేశీ పిల్లలు అభ్యసించే కొన్ని రకాల పిల్లల పని.మధ్య అమెరికాలో బాల కార్మికుల వివిధ రూపాలు, 1999.బొగ్గు గనిలో బాల కార్మికులు, యునైటెడ్ స్టేట్స్, సి. 1912. లూయిస్ హైన్ ఛాయాచిత్రం.బాల కార్మికులు చరిత్ర అంతటా వివిధ స్థాయిలలో ఉన్నారు. 19 వ 20 వ శతాబ్దాల ప్రారంభంలో, పేద కుటుంబాల నుండి 5,14 సంవత్సరాల వయస్సు గల చాలా మంది పిల్లలు పాశ్చాత్య దేశాలలో వారి కాలనీలలో ఒకే విధంగా పనిచేశారు. ఈ పిల్లలు ప్రధానంగా వ్యవసాయం, గృహ ఆధారిత అసెంబ్లీ కార్యకలాపాలు, కర్మాగారాలు, మైనింగ్, న్యూస్ బాయ్స్ వంటి సేవలలో పనిచేశారు-కొందరు 12 గంటల పాటు రాత్రి షిఫ్టులలో పనిచేశారు. గృహ ఆదాయం పెరగడం, పాఠశాలల లభ్యత బాల కార్మిక చట్టాలను ఆమోదించడంతో, బాల కార్మికుల సంఖ్య తగ్గిపోయింది.

ప్రపంచంలోని అత్యంత పేద దేశాలలో, నలుగురిలో ఒకరు బాల కార్మికులలో నిమగ్నమై ఉన్నారు, వీరిలో అత్యధిక సంఖ్యలో (29 శాతం) ఉప-సహారా ఆఫ్రికాలో నివసిస్తున్నారు.2017 లో నాలుగు ఆఫ్రికన్ దేశాలు (మాలి, బెనిన్, చాడ్ గినియా-బిసావు) 5-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో 50 శాతానికి పైగా పనిచేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయం రంగములో బాల కార్మికుల అతిపెద్ద సంఖ్యలో ఉంటారు. బాల కార్మికుల్లో ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాలు, అనధికారిక పట్టణ ఆర్థిక వ్యవస్థలలో కనిపిస్తారుబీ పిల్లలు ప్రధానంగా కర్మాగారాల్లో వారి తల్లిదండ్రులచే నియమించబడ్డారు. పేదరికం పాఠశాలలు లేకపోవడం బాల కార్మికులకు ప్రధాన కారణం. ప్రపంచ బ్యాంకు ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా బాల కార్మికుల సంఖ్య 1960, 2003 మధ్య 25% నుండి 10%కి తగ్గింది. ఏదేమైనా, మొత్తం బాల కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉంది, యునిసెఫ్ ఐఎల్ఓ ప్రపంచవ్యాప్తంగా 5,17 సంవత్సరాల వయస్సు గల 168 మిలియన్ల మంది పిల్లలు 2013 లో బాల కార్మికుల్లో పాల్గొన్నట్లు గుర్తించారు.పారిశ్రామిక-పూర్వ ఆర్థిక వ్యవస్థలలో బాల కార్మికులు అంతర్గతంగా ఉంటారు. పారిశ్రామిక పూర్వ సమాజాలలో, ఆధునిక అర్థంలో బాల్యం అనే భావన చాలా అరుదుగా ఉంటుంది. పిల్లలు తరచూ పిల్లల పెంపకం, వేట వ్యవసాయం వంటి కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనడం ప్రారంభిస్తారు. అనేక సమాజాలలో, 13 సంవత్సరాల వయస్సులో ఉన్న పిల్లలను పెద్దలుగా చూస్తారు, పెద్దల మాదిరిగానే కార్యకలాపాలలో పాల్గొంటారు,పారిశ్రామిక పూర్వ సమాజాలలో పిల్లల పని చాలా ముఖ్యమైనది, ఎందుకంటే పిల్లలు వారి మనుగడ కోసం వారి సమూహం శ్రమను అందించాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక పూర్వ సమాజాలు తక్కువ ఉత్పాదకత, స్వల్ప ఆయుర్దాయం కలిగి ఉంటాయిబీ పిల్లలను ఉత్పాదక పనిలో పాల్గొనకుండా నిరోధించడం వారి సంక్షేమానికి దీర్ఘకాలంలో వారి సమూహానికి మరింత హానికరం. పారిశ్రామిక పూర్వ సమాజాలలో, పిల్లలు పాఠశాలకు హాజరు కావాల్సిన అవసరం చాలా తక్కువగా ఉంది. అక్షరాస్యత లేని సమాజాలలో ఇది ప్రత్యేకంగా జరుగుతుంది. పారిశ్రామిక పూర్వ నైపుణ్యం జ్ఞానం సమర్థులైన పెద్దలచే ప్రత్యక్ష మార్గదర్శకత్వం, శిష్యరికం ద్వారా ఆమోదించబడటానికి అనుకూలంగా ఉన్నాయి.పారిశ్రామిక విప్లవం ప్రారంభంలోనే బాల కార్మికులు ఒక ముఖ్యమైన పాత్ర పోషించారు, ఇది తరచుగా ఆర్థిక కష్టాల వల్ల వస్తుంది. పేదల పిల్లలు వారి కుటుంబ ఆదాయానికి తోడ్పడతారని భావించారు. 19 వ శతాబ్దపు గ్రేట్ బ్రిటన్లో, మూడవ వంతు పేద కుటుంబాలు బ్రెడ్ విన్నర్ లేకుండానే ఉన్నాయి, మరణం, పరిత్యాగం ఫలితంగా, చాలా మంది పిల్లలు చిన్న వయస్సు నుండే పని చేయవలసి వచ్చింది. 1788 లో ఇంగ్లాండ్ స్కాట్లాండ్లలో, 143 నీటితో నడిచే కాటన్ మిల్లులలో మూడింట రెండొంతుల మంది కార్మికులను పిల్లలుగా వర్ణించారు. అధిక సంఖ్యలో పిల్లలు వేశ్యలుగా కూడా పనిచేశారు.బాల వేతనాలు తరచుగా తక్కువగా ఉండేవి, వేతనాలు వయోజన పురుషుల వేతనంలో 10,20% వరకు తక్కువగా ఉండేవి. 19 వ శతాబ్దం రెండవ భాగంలో, కార్మిక సంఘాల పెరుగుదల కారణంగా నియంత్రణ ఆర్థిక కారకాల కారణంగా పారిశ్రామిక సమాజాలలో బాల కార్మికులు క్షీణించడం ప్రారంభించారు. పారిశ్రామిక విప్లవం ప్రారంభ రోజుల నుండి బాల కార్మికుల నియంత్రణ ప్రారంభమైంది. బ్రిటన్లో బాల కార్మికులను నియంత్రించే మొదటి చట్టం 1803 లో ఆమోదించబడింది. ఫ్యాక్టరీలు కాటన్ మిల్లుల్లోని వర్క్‌హౌస్ పిల్లల పని గంటలను రోజుకు 12 గంటలకు నియంత్రించడానికి 1802, 1819 లో ఫ్యాక్టరీ చట్టాలు ఆమోదించబడ్డాయి. సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపడి, విస్తరించడంతో, విద్యావంతులైన ఉద్యోగుల అవసరం ఎక్కువ. ఇది తప్పనిసరి పాఠశాల విద్యను ప్రవేశపెట్టడంతో పాఠశాల విద్య పెరిగింది. మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం ఆటోమేషన్ కూడా బాల కార్మికులను సంఖ్య తగ్గిపోయింది.



**20 వ శతాబ్దం ప్రారంభంలో..,** 20 వ శతాబ్దం ప్రారంభంలో, గ్లాస్ తయారీ పరిశ్రమలలో వేలాది మంది అబ్బాయిలను నియమించారు. గ్లాస్ తయారీ ముఖ్యంగా ప్రస్తుత సాంకేతికతలు లేకుండా ప్రమాదకరమైన కఠినమైన పని. గాజును తయారుచేసే ప్రక్రియలో గాజును కరిగించడానికి తీవ్రమైన వేడి ఉంటుంది (3133 ఓ%ఓ%). అబ్బాయిలు పనిలో ఉన్నప్పుడు, వారు ఈ వేడికి గురవుతారు. ఇది కంటి సమస్య, ఉపిరితిత్తుల వ్యాధులు, వేడి అలసట, కోతలు కాలిన గాయాలకు కారణం కావచ్చు. ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, బొమ్మలు బొగ్గు ఇతర వస్తువులు, వస్త్రాలు, బూట్లు, కృత్రిమ పువ్వులు, ఈకలు, మ్యాచ్ బాక్స్‌లు, బొమ్మలు, గొడుగులు ఇతర ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి మిలియన్ల కుటుంబాలు వారానికి ఏడు రోజులు ఇంటి నుండి బయటికి వచ్చాయి. 5నుండి 14 సంవత్సరాల పిల్లలు తల్లిదండ్రులతో కలిసి పనిచేశారు. ఆస్ట్రేలియా, బ్రిటన్, ఆస్ట్రియా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో గృహ ఆధారిత కార్యకలాపాలు బాల కార్మికులు సాధారణం. గ్రామీణ ప్రాంతాలు అదేవిధంగా కుటుంబాలు తమ పిల్లలను వ్యవసాయంలో మోహరించాయి.బాల కార్మికులు ఇప్పటికీ ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం. బాల కార్మికుల అంచనాలు మారుతూ ఉంటాయి. ఏదైనా ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొన్న 5 నుండి 17 సంవత్సరాల పిల్లలను లెక్కించినట్లయితే ఇది 250, 304 మిలియన్ల మధ్య ఉంటుంది. 2008 లో ప్రపంచవ్యాప్తంగా 5-14 సంవత్సరాల వయస్సు గల 153 మిలియన్ల మంది బాల కార్మికులు ఉన్నారని ఐఎల్ఓ అంచనా వేసింది. ఇది 2004 లో బాల కార్మికులకు ఐఎల్ఓ అంచనా కంటే 20 మిలియన్లు తక్కువ. బాల కార్మికుల్లో 60 శాతం మంది వ్యవసాయ కార్యకలాపాల్లో పాల్గొన్నారు వ్యవసాయం, పాడి, మత్స్య అటవీ వంటివి. మరో 25% బాల కార్మికులు రిటైల్, హాకింగ్ వస్తువులు, రెస్టారెంట్లు, వస్తువులను లోడ్ చేయడం బదిలీ చేయడం, నిల్వ చేయడం, చెత్తను తీయడం రీసైక్లింగ్ చేయడం, బూట్లు పాలిష్ చేయడం, గృహ సహాయం ఇతర సేవలు వంటి సేవా కార్యక్రమాలలో ఉన్నారు. మిగిలిన 15% అనధికారిక ఆర్థిక వ్యవస్థ, గృహ ఆధారిత సంస్థలు, కర్మాగారాలు, గనులు, ప్యాకేజింగ్ ఉప్పు, ఆపరేటింగ్ యంత్రాలు ఇటువంటి కార్యకలాపాలలో అసెంబ్లీ తయారీలో శ్రమించారు. ముగ్గురు బాల కార్మికులలో ఇద్దరు తల్లిదండ్రులతో కలిసి, చెల్లించని కుటుంబ పని పరిస్థితులలో పనిచేస్తారు. కొంతమంది పిల్లలు పర్యాటకులకు మార్గదర్శకులుగా పనిచేస్తారు, కొన్నిసార్లు దుకాణాలు రెస్టారెంట్ల కోసం వ్యాపారాన్ని తీసుకురావడంతో కలిపి. బాల కార్మికులు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో (70%) అనధికారిక పట్టణ రంగంలో (26%) సంభవిస్తారు.చాలా మంది బాల కార్మికులు తయారీ, అధికారిక ఆర్థిక వ్యవస్థలో కాకుండా వారి తల్లిదండ్రులచే నియమించబడ్డారు. వేతన, రకమైన పరిహారం కోసం పనిచేసే పిల్లలు సాధారణంగా పట్టణ కేంద్రాలకు విరుద్ధంగా గ్రామీణ ప్రాంతాల్లో కనిపిస్తారు. ప్రపంచవ్యాప్తంగా 5,14 సంవత్సరాల వయస్సు గల బాల కార్మికులలో 3% కన్నా తక్కువ వారి ఇంటి వెలుపల, వారి తల్లిదండ్రుల నుండి దూరంగా పనిచేస్తారు.

బాల కార్మికులు ఆసియాలో 22%, ఆఫ్రికాలో 32%, లాటిన్ అమెరికాలో 17%, యుఎస్, కెనడా, ఐరోపా ఇతర సంపన్న దేశాలలో 1% ఉన్నారు. బాల కార్మికుల నిష్పత్తి దేశాలలో ఆ దేశాలలోని ప్రాంతాలలో కూడా చాలా తేడా ఉంటుంది. 5,17 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో ఆఫ్రికాలో అత్యధిక శాతం బాల కార్మికులుగా ఉన్నారు. మొత్తం 65 మిలియన్లకు పైగా ఉన్నారు. ఆసియా, దాని పెద్ద జనాభాతో, అత్యధిక సంఖ్యలో బాల కార్మికులు114 మిలియన్ల మంది ఉన్నారు. లాటిన్ అమెరికా కరేబియన్ ప్రాంతంలో మొత్తం జనాభా సాంద్రత తక్కువగా ఉంది, కానీ 14 మిలియన్ల మంది బాల కార్మికులలో అధిక సంభవం రేట్లు ఉన్నాయి. బాల కార్మికులను కలిగి ఉన్నదానిపై డేటా వనరుల మధ్య విభేదాల కారణంగా కచ్చితమైన ప్రస్తుత బాల కార్మిక సమాచారం పొందడం కష్టం.కొన్ని దేశాలలో, ప్రభుత్వ విధానం ఈ కష్టానికి దోహదం చేస్తుంది.

# విద్యార్థులకు బ్యూటీషియన్ పై శిక్షణ



**గజ్వేల్, సెప్టెంబర్ 23 (సమయం న్యూస్):** గజ్వేల్ లోని ముట్రాజ్ పల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులకు బ్యూటీ అండ్ వెల్ నెస్ పై ఇంటర్న్ షిప్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. వన్నెసా మంగళవారం తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొ దించేందుకు గజ్వేల్లో ని పలు బ్యూటీ పార్లలో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ట్రైనింగ్ పదిరోజుల పాటు ఉంటుందని వెల్లడించారు .పిల్లలు పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ శిక్షణ పొందడం ఎంతో అవసరమని కో ఆర్డినేటర్ కిషన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రై నర్ లింగాల ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# జే ఐ హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాదిక్ అహ్మద్




**ఖమ్మం ,సెప్టెంబర్ 23 :( సమయం న్యూస్ )** జే ఐ హెచ్ ( జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఖమ్మం పట్టణానికి చెందిన సాదిక్ అహ్మద్ నియమితులయ్యారు. ఈ నియామకంతో సంస్థ సభ్యులు, కార్యకర్తలు, వివిధ మతపరమైన పండితులు హర్షం వ్యక్తం చేశారు .గతంలో రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన సాదిక్ అహ్మద్, పలు కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి, సంస్థ అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషించారు. ఆయన క్రమశిక్షణ, సేవా భావం, సమాజ సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉన్న నాయకుడిగా సహచరుల ప్రశంసలు అందుకున్నారు.తన నియామకంపై స్పందించిన సాదిక్ అహ్మద్ మాట్లాడుతూ సంస్థ ఇచ్చిన ఈ బాధ్యతను నిజాయితీతో నిర్వర్తించి, సమాజానికి మరింత సేవ చేయడానికి కృషి చేస్తాను. జమాతే ఇస్లామీ హింద్ లక్ష్యాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు చేరవేసి, శాంతి, సహనం, సేవా భావాలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంటాను” అని తెలిపారు.ఇదే సమయంలో పలు మతపరమైన పండితులు ఆయన నియామకాన్ని స్వాగతిస్తూ, రాష్ట్రంలో సామాజిక, విద్యా, మానవతా రంగాల్లో జమాతే ఇస్లామీ హింద్ కార్యకలాపాలు మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు.


# బీర్కూర్ ఎస్సీ కాలనీలో 65 లక్షల సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభం



**కామారెడ్డి, సెప్టెంబర్ 23 (సమయం న్యూస్):** బిర్కూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు ఈరోజు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు.మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- చిట్కుల్ స్వయంభు తుల్జా భవాని మాత దర్శనం
- ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు , సెప్టెంబర్ 23(సమయం న్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో గల శ్రీ స్వయంభు తుల్జా భవాని మాత దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్వయంభుగా వెలసిన అమ్మవారి దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

24-09-25 Samayam_Layout 1 9/24/2025 3:02 AM Page 8



# విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి

- కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి






**కోస్గి మున్సిపాలిటీ(మం)సెప్టెంబర్,23-09(సమయం న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కొడంగల్ నియోజకవర్గ ములో విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి చేస్తున్నారని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతి రెడ్డి అన్నారు.మంగళవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కాడ అధికారి వెంకట్ రెడ్డితో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టనున్న మార్చురీ భవనం, వెయిటింగ్ హాల్, మరియు ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అదే విధంగా ఉర్దూ మీడియం అదనపు తరగతి గదును, ఏ డిఈ విద్యుత్ కార్యాలయమును కాడ అధికారి వెంకట్ రెడ్డి డిఇఓ గోవిందరాజులతో కలిసి ప్రారంభం చేశారు. ప్రభుత్వాసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు.తెలంగాణ లో విద్యా వైద్య రంగాలకు ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారని అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి గోవిందరాజులు, విద్యుత్ శాఖ ఎస్ ఈ వెంకటరమణ, డి ఈ బిఎల్ నరసింహారావు, పి ఎ సి ఎస్ చైర్మన్ భీం రెడ్డీ,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెజ్జు రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తుడుం శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగులపల్లి శ్రీనివాస్, రాస్నమ్ బాలరాజ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, నాయకులు మాస్టర్ శ్రీను, ఇద్రిస్,టెంటు నరసింహులు, మైపాల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఏడిఈ సుధారాణి, ఏఈ వెంకటేష్,మండల విద్యాధికారి శంకర్ నాయక్ ,ఆసిఫ్,హాజీ,ఫిరోజ్, సలీం,ఎజాజ్ తదితరులున్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, సెప్టెంబర్ 23(సమయం న్యూస్) :** నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారాదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తామని, పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం, పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 125 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 57.74 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితిల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులందరికీ పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలను అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, అమీన్పూర్ ఎంపీపీ దేవానంద్, మాజీ సర్పంచులు,శివరాజ్, ఆంజనేయులు, సత్యనారాయణ,నాయకులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# నాగులమ్మ దేవాలయం వద్ద రిటైనింగ్ వాల్ శంకుస్థాపన



**పటాన్ చెరు, సెప్టెంబర్ 23 (సమయం న్యూస్) :** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రపురం రాయసముద్రం చెరువు వద్ద నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ నాగులమ్మ తల్లి దేవాలయం వద్ద మట్టి కుంగిపోతుందనే సమస్యను స్థానికులు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ స్వయంగా జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించి సమస్యను పరిశీలించారు. భవిష్యత్తులో చెరువు తీర ప్రాంతం దెబ్బతినకుండా మరియు ఆలయం రక్షణ కల్పించే ఉద్దేశంతో సుమారు రూ.16 లక్షల నిధులను రిటైనింగ్ వాల్ నిర్మాణానికి మంజూరు చేయించారు.ఈ సందర్భంగా మంగళవారం స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. స్థానిక ప్రజల సౌకర్యం, భక్తుల భద్రత దృష్ట్యా చేపట్టిన ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ పుష్ప నగేష్ గారు తెలిపారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ దివ్య, స్థానిక నాయకులు చిగురు శ్రీను, కిరణ్ గౌడ్, అప్పల భాస్కర్, నవీన్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్, మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్, గారెల్ల శ్రీశైలం, సిఎం మల్లేష్, రవి గౌడ్, సంతోష్, బైకన్ నవీన్ యాదవ్, కుమ్మరి రాజు, బికె శ్రీనివాస్, ఎర్ర హన్మంతు, నాగరాజు గౌడ్, కిట్టు, కుమ్మరి సత్యనారాయణ పాల్గొన్నారు.

# లోక శాంతి కోసం శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



**పటాన్ చెరు, సెప్టెంబర్ 23,(సమయం న్యూస్) :** లోక శాంతి కోసం శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన నీలం మధు ముదిరాజ్ అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో తన నివాస ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గమాత సన్నిధిలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గత 18 ఏళ్ళుగా నిరంతరాయంగా దుర్గమాతను నెలకొల్పుతూ పూజలు జరపడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా దేవిని ఆరాధించడం వల్ల లోక శాంతి, సుఖశాంతులు కలుగుతాయని తెలిపారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులు జరుపుకోవడం ప్రతి కుటుంబానికీ శుభాన్ని తీసుకువస్తుందని అన్నారు. అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

# గాయాత్రిదేవి రూపంలో అమ్మవారి దర్శనం

## గాయత్రి దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



**కోస్గి మున్సిపాలిటీ (మం)సెప్టెంబర్,23-09(సమయం న్యూస్) :** దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణములో కొలువుదీరిన దుర్గామాత విశేష పూజలు అందుకుంటున్నారు.నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణ కేంద్రంలో మంగళవారం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన గాయాత్రిదేవి రూపంలో అమ్మవారి పూజ కార్యక్రమాలు పూజారి హంపయ్య ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గ దేవి అమ్మవారు వివిధ రూపాలలో 9 రోజులపాటు దర్శనమిచ్చే అమ్మవారు రెండవ రోజు గాయత్రి దేవి రూపంలో నిలిరంగు చీర ధరించి, కొబ్బరి అన్నం ప్రదంతో పూజలు అందుకుంటుంది.అనంతరం మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పట్టణ మహిళలు,పెద్దలు పెద్దఎత్తున పూజలతో పాల్గొన్నారు. అనంతరం దంపతులు రాజు,స్వాతి,బీడీల రాము,లక్ష్మీ లు పూజకార్యక్రమాలలోపాల్గొన్నీ అన్నదానం నిర్వహించారు.

# అమెరికాలో జరిగే ప్రతిష్టాత్మక తాల్ హెల్త్‌ఫెస్ట్ 2025'కు ముఖ్య అతిథిగా కేటీఆర్‌కు ఆహ్వానం

- కేటీఆర్ ని స్వయంగా కలిసి ఆహ్వానం అందించిన తాల్ హాస్పిటల్స్ సీఈఓ సాయి గుండవెల్లి



**హైదరాబాద్ సెప్టెంబర్,23( సమయం న్యూస్).:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ సాయి గుండవెల్లి వెంట ఉన్నారు.అక్టోబర్ 24, 2025న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగోలో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించను న్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు మరియు మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ మరియు ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు.అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో టెక్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి మరియు ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. లిహెల్త్‌ఫెస్ట్ 2025'లిలో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీవర్ ట్రంక్ మెయిన్ మరమ్మతులను పరిశీలించిన జలమండలి ఎండీ

- వనస్థలిపురంలో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టిన అధికారులు



**హైదరాబాద్ సెప్టెంబర్ 23( సమయం న్యూస్) :** వనస్థలిపురం ఓల్డ్ బాంబే- విజయవాడ హైవే వద్ద ధ్వంసం అయినా 900 ఎంఎం డయా ఆర్ సీసీ సీవర్ ట్రంక్ మెయిన్ పైప్ లైన్ అత్యవసర మరమ్మతుల పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో చర్చించారు. జలమండలి చేపట్టే మరమ్మతులు పైపు లైన్ విస్తరణ పనులు పూర్తయిన వెంటనే.. రోడ్డు మరమ్మతు పనులు నిర్వహించాలని ఆదేశించారు. సోమవారం సీవర్ లైన్‌పై సుమారు 20 అడుగుల లోతులో కుంగిపోవడంతో వెంటనే స్పందించిన జలమండలి అధికారులు మరమ్మతు పనులు పనులను ప్రారంభించారు. ఈ భారీ సీవర్ ట్రంక్ మెయిన్ దాదాపు 25 సంవత్సరాల క్రితం జీహెచ్ఎంసీ నిర్మించింది. అనంతరం 2021లో ఈ ప్రాంత సీవరేజ్ నిర్వహణ జలమండలికి అప్పగించారు.ఈ సీవర్ లైన్ దెబ్బతినడంతో, గాంధీనగర్, స్నేహమయినగర్, పివిఆర్ కాలనీ, పద్మావతి కాలనీ, వీరాంజనేయ కాలనీ, సామా నగర్, శారదా నగర్, శాంతినగర్, తెలంగాణ పద్మావతి కాలనీల పరిధిలోని సుమారు 5 కిమీ మేర అప్‌స్ట్రీమ్ సీవర్ లైన్‌లో చొకేజీ ఏర్పడి, స్థానిక చెరువులు పొంగిపోవడం, మురుగునీటి సమస్య తలెత్తింది. ఈ సందర్భంగా ఎండీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అలాగే రహదారిలో పూడుకుపోయిన ట్రంక్ మెయిన్ సంబందించిన మాన్‌హోళ్లను గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్ లో ఇలాంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉండే ప్రాంతాలను గుర్తించి ఇలాంటి సంఘటనలు నివారించాలని సూచించారు. అదే విధంగా, గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్ హైవే క్రాసింగ్ వద్ద మురుగు సమస్యను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. సాగర్ కాంప్లెక్స్ వద్ద త్రిమలానగర్, శ్రీశ్రీ హెూమ్స్, మధురా నగర్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి వచ్చే మురుగు నీరు కలిసిపోవడంతో వర్షాకాలంలో స్తానికంగా మురుగు సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు, వర్షపు నీరు సీవరేజ్‌లో కలిసిపోకుండా గ్యాప్ వర్క్ తక్షణమే చేపట్టాలని ఎండీ అధికారులను ఆదేశించారు.అలాగే ఓఅండ్ఎం, ఎస్టీపీ, ప్రాజెక్టు అధికారులు అందరూ సమన్వయంతో సీవరేజ్ నేరుగా మూసీలో చేరకుండా స్థానిక ఎస్టీపీ కి మళ్లించి, శుద్ధి చేసేలాగా పైప్ లైన్ ల ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. జలమండలి సీజీఎం నాగేందర్, జిఎంలు బలరామరాజు, మహేందర్ నాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

24-09-25 Samayam_Layout 1 9/24/2025 3:02 AM Page 9



# కేబీఆర్ పార్కు ప్రాజెక్టు పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలి



**జిహెచ్ఎంసి, సెప్టెంబర్ 23, ( సమయం న్యూస్) :** గ్రేటర్ హైదరాబాద్ లో ట్రాఫిక్‌కు చెక్ పెట్టేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెచ్ - సిటీ పనులను సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని, పనుల గ్రౌండింగ్ సాధ్యమైనంతర త్వరగా ప్రారంభించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కమిషనర్ , ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) భాస్కర్ రెడ్డి, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య తో కలిసి జూబ్లీహిల్స్ రోడ్ నం.2 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకుకేబీఆర్ పార్కు ప్రాజెక్టు భూ సేకరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.హెచ్ - సిటీ లో కీలకమైనకేబీఆర్ పార్కు ప్రాజెక్టులో భాగంగాకేబీఆర్ పార్క్ చుట్టుపక్కల ఏడుకీలక జంక్షన్లలో రాబోయే రోజుల్లో 4.6 కి.మీ పొడవు గల ఫ్లైఓవర్లు, 2.8 కి.మీ అండర్‌పాసులు నిర్మించనున్నారు. వీటితో నగరంలో అత్యంత రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ప్రవాహం సులభతరం అవ్వడంతో పాటు, రద్దీ గణనీయంగా తగ్గనుంది.ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ వి కర్ణన్ కేబీఆర్ పార్కు ప్రాజెక్టు గ్రౌండింగ్ కుజోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లు, ఇంజనీరింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పనుల గ్రౌండింగ్ వేగంగా చేపట్టడమే కాకుండా, పనుల అమలులో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పనులు జరిగే సమయంలో ట్రాఫిక్ కుఇబ్బందులు కలగకుండా చూడాలన్నారూ.ఎస్ఆర్ డీపీ, ఎస్ఎన్ డీపీ ,హెచ్ సిటీప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలీ.- పనులు ఆశించిన వేగంగా జరగకపోవడంపై కమిషనర్ ఇంజనీర్ల పై ఆగ్రహం.- పనితీరు మార్చుకోవాలీ.. లేదంటే చర్యలు తప్పవు.- సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్.నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేసేందుకు చేపట్టినఎస్ఆర్ డీపీ,హెచ్ - సిటీ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో మంగళవారం కమిషనర్ ఆర్ వి కర్ణన్ నగరంలోని అన్ని జోన్ లలో చేపడుతున్న ఎస్ఎన్ డీపీ,హెచ్ - సిటీ ప్రాజెక్టులు , స్ట్రాటజిక్ రోడ్డు డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లేక్ ల అభివృధి, స్టార్మ్ వాటర్ డ్రైన్ పనుల పురోగతి పై జోనల్ కమిషనర్ లు , ప్రాజెక్ట్స్ ఇంజనీర్ లు, ప్లానింగ్ , ఇరిగేషన్,భూ సేకరణ అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ఇంజనీరింగ్ అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒక్కో ప్రాజెక్ట్ పురోగతిని కమిషనర్ కు వివరించారు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ప్రతిబంధకాలు, క్షేత్ర స్థాయి సవాళ్లు,పెండింగ్ పనులు, అందుకు గల కారణాలను తెలిపారు.ఎస్ఆర్ డీపీ, ఎస్ఎన్ డీపీ కింద చేపట్టిన పనులు ప్రారంభించి చాలా రోజులైనందున వేగంగా పూర్తి చేసేందుకు మిషన్ మోడ్ లో పనిచేయాలన్నారు. 6 జోనల్ ల పరిధిలో లేక్ ల అభివృద్ధిలో భాగంగా 83 పనులు చేపట్టగా 25 పనులు మాత్రమే ప్రారంభం కావడం, లేక్స్ అభివృద్ధి, పునరుద్ధరణ పనులు స్లో గా జరగడంపై కమిషనర్ మండి పడ్డారు. ఇరిగేషన్ ఇంజనీర్లు సరిగా పనిచేస్తలేరు. వారం రోజుల్లో లేక్స్ అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ల ద్వారా క్షేత్రస్థాయి తాజా రిపోర్టు తీసుకుంటామన్నారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.జోనల్ అధికారులు తమ పరిధిలో జరుగుతున్న లేక్స్ అభివృద్ధి పై సమీక్షించి చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్, సుందరీకరణ, మురుగు కాల్వల మళ్లింపు పనులు వేగంగా జరిగేలా చూడాలని చెప్పారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల వేగంగా పూర్తికి కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ప్రాజెక్ట్ ల పూర్తికి నిధుల కొరత లేదన్నారు. యుటిలిటీ షిఫ్టింగ్, పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఇష్యూస్ ఏమైనా ప్రభుత్వం వద్ద పెండింగ్ ఉంటే తనకు తెలియజేస్తే వెంటనే క్లియర్ చేస్తానని చెప్పారు. పనులు జరిగే ప్రదేశాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీస్ లతో ప్లాన్ చేసుకోవాలని చెప్పారు. ఈ నెల 25 వ తేదీలోగా ఫలక్ నామా నీ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలనీ ఇంజనీర్లను ఆదేశించారు.జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి , హేమంత్ పాటిల్, అపూర్వ చౌహాన్, శ్రీనివాస్ రెడ్డి, రవి కిరణ్, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్,చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, ప్రత్యేక ఉప కలెక్టర్ రాములు నాయక్, లు సమావేశంలో పాల్గొన్నార.

# ఎస్ఎన్‌డిపి నాలా రెండవ దశ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**బడంగ్ పేట సెప్టెంబర్23( సమయం న్యూస్).:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ, 5వ డివిజన్‌లలో వినాయక హిల్స్, నవార్ యాదిరెడ్డి కాలనీ, సౌభాగ్యలక్ష్మి కాలనీల్లో పర్యటించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్య మంత్రి గారు వర్షాలు వస్తున్నాయి అంటే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని రంగాలను అలర్ట్ చేసేవారు కానీ ఇప్పుడున్న ముఖ్యమంత్రి గారు ఎలాంటి అవగాహన లేకుండా పరిపాలిస్తున్నారని.“గతంలో వర్షం వస్తే చాలు కాలనీలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారి ఆధ్వర్యంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఎస్ఎన్‌డిపి నాలా పనుల మొదటి దశ విజయవంతంగా పూర్తి చేశారు. అయితే, రెండవ దశ పనులు నిధుల నిలిపివేసిన కారణంగా ఇట్టి పనులు నిలిచిపోవడం వల్ల మళ్లీ ప్రజలు ముంపు సమస్యలను ఎదుర్కొంటున్నారు” అని పేర్కొన్నారు.“ఎటువంటి ఆటంకం లేకుండా రెండవ దశ పనులు త్వరితగతిన ప్రారంభించి, సమయానికి పూర్తి చేస్తేనే ప్రజలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అంతేకాకుండా ఇప్పటికే పూర్తి చేసిన నాలాల్లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతున్నందున వాటిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తే సమస్యలు తలెత్తవు” అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు అధికారులను ఆదేశించారు.మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ నాగమణి, డి.ఈ., ఏ.ఈ., బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివా సరెడ్డి, ముత్యాల కృష్ణ, ఏనుగు రామిరెడ్డి, పాల్గొన్నారు.

# మోడల్ మార్కెట్ పనులు వేగవంతంగా చేపట్టాలి.

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్**



**జనగాం సెప్టెంబర్,23( సమయం న్యూస్).:** పట్టణంలోని అంబేద్కర్ నగర్లో సుమారు 6 కోట్ల తో నిర్మిస్తున్న సమీకృత మోడల్ మార్కెట్ భవన నిర్మాణ పనులను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం సంబంధిత అధికారులతో ఆకస్మికంగా సందర్శించి పర్యవేక్షించారు.ప్రజలకు అతి సమీపంలో ఉండాలనే ఉద్దేశంతో చేపట్టిన మోడల్ మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ను కలిసిన గ్రామ పాలన అధికారులు



**మహబూబాబాద్, సెప్టెంబర్.23 :** ప్రభుత్వం నూతనంగా నియమించిన గ్రామ పాలన అధికారులు భాద్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను తన చాంబర్ లో కలిసి పూల మొక్క ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామపాలన అదికారులుగా విధులలో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

# గురువారము ఉచిత కంటి పరీక్ష శిబిరం కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో -లయన్స్ క్లబ్ ఆఫ్ కొడంగల్

లయన్స్ క్లబ్ ఆఫ్ కొడంగల్, జిల్లా కలెక్టర్, అంధత్వ నియంత్రణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, కందూరి రామ్ రెడ్డి మహబూబ్ నగర్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25న వికారాబాద్ జిల్లా కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు మంగళవారం ఓ ప్రకటన లో పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు శిబిరం ఉంటుందని తెలిపారు. కొడంగల్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ద

# పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలి

**- బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, సెప్టెంబర్ 23(సమయం న్యూస్) :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.పటాన్ చెరు డివిజన్ పరిధిలోగల సాకి చెరువు కట్టపై ఈనెల 29వ తేదీ సోమవారం సాయంత్రం జరగబోయే సద్దుల బతుకమ్మ ఉత్సవానికి చేస్తున్న ఏర్పాటులను మంగళవారం ఉదయం ఆయన జిహెచ్ఎంసి అధికారులతో కలిసి చెరువు ఘాటు వద్ద ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు ఘనమైన ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతిబింబంగా ప్రత్యేక కార్యక్రమాలు, జానపద సినీ గేయకారుల ప్రదర్శనలతో సంస్కృతిక విభావరి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేస్తామని పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం గజ ఈతగాళ్లను, జిహెచ్ఎంసి సిబ్బందిని నియమించడమే కాకుండా విద్యుత్ దీపాలు, తాగునీరు, అత్యవసర వైద్య సిబ్బంది, పోలీస్ బందోబస్తు వంటి అన్ని సదు-పాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, ఏఈ శివకుమార్ పాల్గొన్నారు.

# 587 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు

**- విభాగాల వారీగా నిపుణుల పరీక్షలు**



**ముషీరాబాద్, సెప్టెంబర్ 23 (సమయం న్యూస్ ) :** ముషీరాబాద్ అర్బన్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో ప్రజలు నుంచి విశేష స్పందన వచ్చింది. గత వారం రోజులుగ జరిగిన ఈ శిబిరంలో మొత్తం 587 మంది రోగులు వైద్య సేవలను పొందారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా. ఎం. మనోజ్ రెడ్డి మాట్లాడుతూ శిబిరంలో వివిధ వ్యాధులకు సరైన మందులను అందించడం జరిగింది. అర్బన్ పిహెచ్‌సీ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకుని హర్షం వ్యక్తం చేశారు. సేవలు అందించిన వారు విభాగాల వారీగా మెడికల్ ఆఫీసర్ డా. ఎం. మనోజ్ రెడ్డి, గైనకాలజిస్ట్ డా. సౌమ్యా రెడ్డి (గాంధీ హాస్పిటల్), పీడియాట్రిషన్ డా. పూజిత (నిలోఫర్ హాస్పిటల్), ఈఎన్టీ డా. షేక్ దిల్రుబా (ఈఎన్‌టీ హాస్పిటల్), డెర్మటాలజీ డా. అర్షియా (ఉస్మానియా హాస్పిటల్), సైకియాట్రిస్ట్ డా. మల్లికార్జున్ (ఐయంహెచ్), జనరల్ ఫిజీషియన్ డా. తులసి లక్ష్మీ దేవి (గాంధీ హాస్పిటల్), నేత్ర వైద్యుడు డా. హఫ్సా (సరోజిని దేవి నేత్ర ఆసుపత్రి), డెంటల్ - డా. రాచ కుందన్ (ఉస్మానియా హాస్పిటల్) వీరు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. స్థానికులు వైద్య సేవల పై సంతృప్తి వ్యక్తం చేస్తూ, “ఇలాంటి శిబిరాలు తరచుగా జరిపించాలని” అభిప్రాయం వ్యక్తం చేశారు.

# జిన్నారం వన దుర్గా మాత ఆలయంలో గాయత్రి దేవి పూజలు



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 23(సమయం న్యూస్) :**జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వన దుర్గా మాత ఆలయంలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. రెండవ రోజు అమ్మవారు గాయత్రి దేవి రూపంలో అలంకరించబడగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి దర్శనములు పొందారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి గాయత్రి దేవి మహిమను వివరించారు.ప్రతి రోజు అమ్మవారు వేర్వేరు అవతారాల్లో దర్శనమిస్తూ భక్తులకు ఆశీర్వాదాలు అందిస్తున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గాయత్రి దేవి రూప దర్శనం కలిగిన భక్తులకు జ్ఞానం, శాంతి, ఐశ్వర్యం ప్రసాదిస్తుందని పురాణాల్లో ఉన్న విశేషాలను అర్చకులు వివరించారు. నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మంగళవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు



**మహబూబ్ నగర్ సెప్టెంబర్23( సమయం న్యూస్).:** జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బతుకమ్మ వేడుకలను పూజా నిర్వహించి వివిధ శాఖల మహిళలతో పాల్గొని బతుకమ్మ ఆడి ఉత్సాహ పరిచారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం తో పాటు బతుకమ్మ వేడుకల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ , గనులు భూగర్భ శాఖ, పబ్లిక్ హెల్త్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం కు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకలు దిగ్విజయం చేశారు

# కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు.

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ సెప్టెంబర్23( సమయం న్యూస్).:** మంగళవారం రాత్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బతుకమ్మలకు పూజలు చేశారు. సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిరోజు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు.

అంతకుముందు పలువురు మహిళా ఉద్యోగులు వేసిన రంగవల్లులను కలెక్టర్ పరిశీలించారు. సామాజిక అంశాలపై అవగాహన పెంపొందేలా రంగవల్లులను రూపొందించిన ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట మదర్సాలో అస్వస్థతకు గురైన పిల్లల ఆరోగ్యం నిలకడ గా ఉంది.

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చేగుంట సెప్టెంబర్,23( సమయం న్యూస్).:** జిల్లాలోని చేగుంట మండలానికి చెందిన మదర్ శాలలో అస్వస్థతకు గురైన పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉంది కలెక్టర్అత్యవసర వైద్య సేవలు అందిస్తూ పటిష్ట చర్యలు తీసుకున్న వైద్య యంత్రాంగం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు , రెస్టారెంట్లు హోటల్లు ప్రజలకు అందించే ఆహారం విషయంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలుపరిశుభ్రమైన వంటహోఉంటే మీరు అనారోగ్యాలకు దూరంగా ఉండటానికిదోహదం కలెక్టర్త్వరలో జిల్లాలోని అన్ని హోటల్స్ రెస్టారెంట్లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి , నిబంధనలు పాటించిన వారిపై కఠిన చర్యలు

ఆహారం కలుషితం కారణంగా రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లోచికిత్సలు పొందుతున్న వారిని పరామర్శించిన కలెక్టర్.ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను ఆరా తీసిన కలెక్టర్నాణ్యమైన వైద్య చికిత్సలు అందడంతో విద్యార్థులందరూ సేఫ్ జోన్ లోకి వెళ్లడం జరిగిందనిప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో పరిశుభ్రమైన వంట ప్రాధాన్యతనిస్తూ

ఆహారం కలుషితం కాకుండా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ యాజమాన్యాలను ఆదేశించారు.మంగళవారం రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి కలుషిత ఆహారం వల్ల విద్యార్థుల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేగుంట మండలం ఇబ్రహీంపూర్ మదర్ శాల ముస్లిం ప్రైవేట్ వసతి గృహంలో బీహార్ రాష్ట్రానికి సంబంధించి పిల్లలు 25 మంది వసతి పొందుతున్నారని 23-09-2025 సోమవారం రాత్రి వారు తీసుకున్న భోజనంలో నాణ్యత లోపించి 10 మంది వాంతులు, విరోచనాలతో అస్వస్థత గురి కావడం జరిగిందని పదిమంది తీవ్ర అస్వస్థతను దృష్టిలో పెట్టుకుని 108 అంబులెన్స్ లో రామాయణం పేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించడం జరిగింది అన్నారు తక్షణ సహాయ చర్యలపై వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే వరకు వైద్య సేవలు అందించాలని రామాయంపేట వైద్యాధికారులకు అధికారులకు సూచించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. కలుషిత ఆహారం సంఘటనపై పూర్వోపరాలు తెలుసుకోవడానికి మెడికల్ బృందాన్ని కమిటీగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు, విద్యాసంస్థలు, హోటల్స్ రెస్టారెంట్లను ఆహారం పరిశుభ్రతలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఆరోగ్యంగా ఉండటానికి వంటగదిని, ఆహారాన్ని శుభ్రంగా ఉంచుకోవడం.ఆహారాన్ని వండే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పాత్రలు, కట్టింగ్ బోర్డులను శుభ్రంగా ఉంచడం, తాజా పదార్థాలను వాడటం, వండిన ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం వంటివి పరిశుభ్రమైన వంటలో ముఖ్యమైనవిగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజని, డాక్టర్ శివ దయాల్, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# తాగునీటి సరఫరాలో అంతరాయం.

**హైదరాబాద్ సెప్టెంబర్23( సమయం న్యూస్).:** హైదరాబాద్ నగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా ఫేజ్-2 లో కలబ్ గూర్ నుంచి హైదర్ నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం డయా పీఎస్సీ పంపింగ్ మెయిన్ కు వివిధ ప్రాంతాల్లో భారీ లీకేజీలు ఏర్పడ్డాయి. ఈ లీకేజీలను అరికట్టేందుకు తేది.24.09.2025, బుధవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అనగా తేది.25.09.2025, గురువారం ఉదయం 6 గంటల వరకు మరమ్మతు పనులు చేపట్టనున్నారు. కావున ఈ 24 గంటలు కింద పేర్కొన్న కొన్ని ప్రాంతాల్లో లో ప్రెజర్ తో నీటిసరఫరా, మరికొన్ని ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలుగుతుంది.

అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:

1. ఓ అండ్ ఎం డివిజన్ 17: ఆర్సీ పురం, అశోక్ నగర్, జ్యోతి నగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్.
2. ఓ అండ్ ఎం డివిజన్ 22: బీరంగూడ, అమీన్ పూర్.
3. ట్రాన్స్ మిషన్ డివిజన్ 2: ఆఫ్ టేక్ పాయింట్స్, బల్క్ కనెక్షన్లు.
4. ఓ అండ్ ఎం డివిజన్ 6: ఎర్రగడ్డ, ఎస్.ఆర్.నగర్, అమీర్ పేట్.
5. ఓ అండ్ ఎం డివిజన్ 9: కేపీహెచ్ బీ కాలనీ, కూకట్ పల్లి, భాగ్యనగర్ కాలనీ ప్రగతి నగర్

కాబట్టి.. పైన పేర్కొన్న ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

# రేషన్ డీలర్ల కమీషన్ చెల్లించకపోవడం పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరక్ష్య వైఖరి పై ధ్వజం
- మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి
- హరీశ్ రావుకు గోడు వెళ్లబోసుకున్న రేషన్ డీలర్లు



**హైదరాబాద్ సెప్టెంబర్23( సమయం న్యూస్).:** నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గంపేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్డీలర్లకు.. కాంగ్రెస్, బిజేపీ ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమీషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టుంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణం.అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5వేల గౌరవ వేతనంతో పాటు కమీషన్ పెంపు చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారు.మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో (08.08.2023) సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించాం.మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమీషన్ ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచినం.ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కేసీఆర్ గారు నిర్ణయం తీసుకున్నారు.

2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమీషన్ ను, 1400 రూపాయలకు పెంచినం. 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపినం.కమీషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్షిప్ మంజూరు చేసినం. రేషన్ డీలర్షిప్ వయో పరిమితిని 40 నుంచి 50ఏళ్లకు పెంచినం. కాని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామిని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నది.రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమీషన్ ను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు 5వేల గౌరవ వేతనం, కమీషన్ పెంపు ప్రకటించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలను వినియోగించుకోవాలి

- రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి.
- రాజేంద్రనగర్లో ని కేంద్ర పరిశోధన సంస్థలను సందర్శించిన రైతు కమిషన్ బృందం.
- భారతీయ వరి పరిశోధన సంస్థ, ఎన్ఐపీహెచ్ పరిశోధన సంస్థల అధికారులు, శాస్త్రవేత్తలతో విడివిడిగా సమావేశం.
- తెలంగాణ రైతులకు, వ్యవసాయ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవాలని కోరిన కమిషన్.
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీయం రేవంత్ రెడ్డి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని వివరించిన కమిషన్.




**రాజేంద్ర నగర్ సెప్టెంబర్ 23( సమయం న్యూస్).:** రాజేంద్రనగర్ లోని జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరిగ్గా వినియోగించుకోవడం లేదన్నారు రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి. రైతులకు, వ్యవసాయ అధికారులకు అనేక రకాల శిక్షణ కార్యక్రమాలు జాతీయ పరిశోధన కేంద్రాల్లో ఇస్తున్నట్లు తెలిపారు. మాజీ ప్రధాని మన్ మోహన్ సింగ్ హయాంలో వీటిని ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈరోజు రైతు కమిషన్ సభ్యులు, అధికారులతో కలిసి చైర్మన్ కొదండరెడ్డి ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ సెంటర్ తోపాటు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ పరిశోధన సంస్థలను విజిట్ చేశారు. ఈ రెండు పరిశోధన కేంద్రాల్లో కలియతిరిగి అక్కడి అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనలు, శిక్షణలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు పరిశోధన కేంద్రాల్లో వేరువేరుగా సమావేశాల్లో పాల్గొని ఆయా పరిశోధన సంస్థల అధికారుల, శాస్త్రవేత్తల నుండి అభిప్రాయాలను సేకరించారు. ప్రతి ఏటా రాష్ట్రంలో వరి సాగు పెరుగుతోందని, ఉద్యాన వన పంటల సాగు తగ్గుతోందని రైస్ రీసెర్చ్ సెంటర్లో అభిప్రాయానికి వచ్చారు. రైతులు యూరియా వాడకం తగ్గించాలని కోరారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల వలన రైతులు తీవ్ర నష్టపోతున్న విషయాలపై చర్చించారు. అదేవిధంగా ఐఐఆర్ఆర్ తయారు భూసార పరీక్ష పరికరం, చీడ, పీడల నివారణ, కొత్త వరి వంగడాలపై సమావేశంలో కమిషన్ కు ఐఐఆర్ఆర్ అధికారులు వివరించారు. అయితే కేంద్ర పరిశోధన సంస్థలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు తెలంగాణ రైతులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి కోరారు. ఇక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన జాతీయ సంస్థలో చేస్తున్న పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలను రైతు కమిషన్ పరిశీలించింది. నీటి యాజమాన్య పద్దతులు, రైతులకు డ్రోన్ శిక్షణ తోపాటు మొక్క బలంగా పెరిగి, ఆశించిన స్థాయిలో దిగుబడి రావడానికి ఏం చేయ్యాలి అనే విషయాలపై శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు కమిషన్కు వివరించారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాల నుండి ఎన్ఐపీహెచ్ఎం వచ్చే పరుగు మందులు, ఎరువులను పరీక్షించి నకిలీల భరతం పడ్తున్న విషయాలను కమిషన్ తెలుసుకుంది. తెలంగాణ రైతాంగానికి రాజేంద్ర నగర్ లోని జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలు ఉపయోగకంగా ఉండాలన్నారు రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి. సీజన్ కు మందు టీవీ, పేపర్ లో వచ్చే యాడ్స్ చూసి రైతులు నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, పురుగు మందులు కొని నష్టపోతున్నారని గుర్తుచేశారు. ఈ రెండు జాతీయ పరిశోధన సంస్థల్లో పనిచేసే అధికారులు, శాస్త్రవేత్తలు తెలంగాణ రైతులను ద్రుష్టిలో పెట్టుకొని పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తోపాటు సభ్యులు గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, చెవిటి వెంకన్న యాదవ్, మెంబర్ సెక్రెటరీ గోపాల్, భారతీయ వరి పరిశోధన సంస్థ డైరెక్టర్ ఆర్ ఎం సుందరం, ఇతర అధికారులు ప్రసాద్ బాబు, మహేంద్ర కుమార్ లున్నారు. ఇక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ డైరెక్టర్ జనరల్ సాగర్ హానుమంత్ సింగ్ తోపాటు ఆయా పరిశోధన సంస్థల ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, కమిషన్ అధికారులు సంధ్య, హారి, శ్రావణి, రజిత పాల్గొన్నారు.

# ఎస్ఎన్డిపి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్రరం సెప్టెంబర్23 ( సమయం న్యూస్).:** మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్ఎన్డిపి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు ఎస్ ఎన్ డి పి ట్రంక్ లైన్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మొదటి విడతలో ఎన్ని ట్రంక్ లైన్ పనులు పూర్తయ్యాయి, ఎన్ని పనులు ఇంకా పూర్తి కాలేదు అన్న వివరాలు సేకరించారు.రెండో విడతలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారి హయాంలో మంజూరైన నిధులతో ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి, ఎన్ని పనులు ఇంకా మొదలు కాలేదు, దానికి గల కారణాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు.ట్రంక్ లైన్ పనులపై కోర్టు కేసులు వేసిన వారి జాబితా కూడా తెప్పించుకుని, వాటి స్థితిగతులపై అధికారులను ప్రశ్నించారు.అంతేకాకుండా, వర్షాకాలం



తగ్గుముఖం పట్టిన వెంటనే విజయదశమి తర్వాత బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని పెండింగ్లో ఉన్న ఎస్ ఎన్ డి పి ట్రంక్ లైన్ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు ఆదేశించారు.ఎస్ఎన్డిపి అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

24-09-25 Samayam_Layout 1 9/24/2025 3:03 AM Page 11



# నేడు బంగ్లాదేశ్‌తో తలపడనున్న భారత్

## తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ పాకిస్థాన్ జట్టును సూపర్-4 మ్యాచ్‌లో చిత్తుగా ఓడించింది. ఇప్పుడు ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకోవడానికి నేడు బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ కీలక మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ బలహీనమైన జట్టు కావడం, గత మ్యాచ్‌లో బౌలర్లు, బ్యాటర్లు కొంత ఇబ్బంది పడటంతో ఈ మార్పులు అనివార్యం కానున్నాయి. బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో అంత పెద్దగా భారీ మార్పులు ఉండకపోవచ్చు. అయితే కొన్ని వ్యూహాత్మక మార్పులు భారత్‌కు మేలు చేయవచ్చు. గత మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన స్థాయికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ లో 4 ఓవర్లలో 45 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన 3 మ్యాచ్‌లలో 11 ఓవర్లలో 92 పరుగులు ఇచ్చి కేవలం 3 వికెట్లు మాత్రమే తీశాడు. కాబట్టి బుమ్రా స్థానంలో టీమిండియా నంబర్ వన్ టీ20 బౌలర్ అయిన్ అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం లభించవచ్చు. అలాగే వికెట్ కీపర్, బ్యాటర్ సంజు శాంసన్ బ్యాటింగ్‌లో ఇబ్బందులు పడుతున్నాడు. పాకిస్తాన్‌పై 17 బంతుల్లో కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో సంజు శాంసన్ స్థానంలో జితేష్ శర్మకు అవకాశం ఇవ్వొచ్చు.



**బంగ్లాదేశ్‌పై భారత్ తుది జట్టు (అంచనా)**

అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్ / జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా / అర్ష్‌దీప్ సింగ్.

# అనవసరంగా కవ్వించారు..

### బ్రహ్మోస్ లాంటి షాట్లతో వాళ్లు రిప్లై ఇచ్చారు

### పాక్ ప్లేయర్లపై మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా



టీమిండియా చేతుల్లో వరుసగా ఓడిపోతున్న పాకిస్థాన్ పై ఆదేశ మాజీ ప్లేయర్ డానిష్ కనేరియా అసహనం వ్యక్తం చేశాడు. తమ చేష్టలతో అనవసరంగా టీమిండియా ఆటగాళ్లను రెచ్చగొట్టారని దుయ్యబట్టాడు. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఆసియాకప్ సూపర్-4 లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ (58) స్టన్నింగ్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో శివమ్ దూబేకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 174 పరుగులు చేసి .. మరో 7 బంతులు మిగిలి ఉండగానే, భారత్ ఈజీ విక్టరీ సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ధనాధన్ ఫిఫ్టీ (39 బంతుల్లో 74, 6 ఫోర్లు, 5 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. బౌలర్లలో హరీస్ రౌఫ్ కు రెండు వికెట్లు దక్కాయి. తాజా విజయంతో సూపర్-4 పట్టికలో అగ్రస్తానాన్ని భారత్ సాధించింది. మ్యాచ్ తర్వాత కనేరియా మీడియాతో మాట్లాడుతూ.. పాక్ ప్లేయర్లపై ఫైరయ్యాడు..పాక్ బ్యాటింగ్ సమయంలో ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ ఫిఫ్టీ పూర్తయ్యాక ఏకే-47 సిగ్నల్ తో భారత ఆటగాళ్లను కవ్వించాడని కనేరియా గుర్తు చేశాడు. ఆ తర్వాత ఇండియా బ్యాటింగ్ సమయంలో ఓపెనర్లు అభిషేక్, శుభమాన్ గిల్ బ్రహ్మోస్ మిస్సైళ్ల లాంటి షాట్లతో విరుచుకుపడ్డారని పేర్కొన్నాడు. భారత విధ్వంసక బ్యాటింగ్ కు పాక్ వద్ద సమాధానం లేకుండా పోయిందని, ఆటగాళ్లంతా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయారని తెలిపాడు. ఇండియా బ్యాటింగ్ ముందు ఎంత పెద్ద లక్ష్యమైనా ఇట్టే కరిగిపోతుందని, బ్యాటింగ్ పవర్ సత్తా బాగుందని ప్రశంసించాడు. ఏదేమైనా టీమ్ మేనేజ్మెంట్ పక్కా ప్రణాళికతో మైదానంలో బరిలోకి దిగాల్సి ఉందని పాక్ కు సూచించాడు. ఒటములను కప్పి పుచ్చుకునేందుకు పాక్ సాకులు వెతుకుతోందని కనేరియా విమర్శించాడు. తొలి మ్యాచ్ లో హ్యాండ్ షేక్ వివాదం, తర్వాత మ్యాచ్ రిఫరీ అండీ పైక్రాఫ్ట్ పై ఐసీసీకి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఇక తాజా మ్యాచ్ లో ఫఖార్ జమాన్ క్యాచ్ ఔట్ పై రాద్ధాంతం చేస్తోందని, వికెట్ కీపర్ సంజూ శాంసన్ పట్టిన క్యాచ్ క్లీన్ గా ఉందని ప్రశంసించాడు. ఓటమిపై దృష్టి మళ్లించేందుకే పాక్ ఇలా చేస్తోందని విమర్శించాడు. ఏదేమైనా ఈ మ్యాచ్ లో పాక్ ఆటగాళ్లు క్లూ లెస్ గా కనిపించారని, భారత బ్యాటింగ్ ముందు తేలిపోయారని పేర్కొన్నాడు. ఇక సూపర్ -4కి నాలుగు జట్లు అర్హత సాధించాగా.. తమ తొలి మ్యాచ్ ల్లో పాక్ పై ఇండియా, శ్రీలంకపై బంగ్లాదేశ్ గెలుపొందాయి. బుధవారం లంకతో పాక్, బంగ్లాతో ఇండియా తలపడనున్నాయి. లంక-బంగ్లా మ్యాచ్ లో ఓడిన జట్టు దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. ఇండియా-బంగ్లా మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్ బెర్త్ దాదాపుగా ఖరారు చేసుకుంటుంది. 2023 లో టోర్నీ గెలిచిన భారత్, డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగుతోంది.

# టీమిండియాకు ఐసీసీ భారీ జరిమానా!

ఆస్ట్రేలియాతో సిరీస్‌ను కోల్పోవడమే కాకుండా, భారత మహిళా క్రికెట్ జట్టుకు ఐసీసీ జరిమానా విధించింది. స్లో ఓవర్ రేట్ కారణంగా ఐసీసీ ఈ జరిమానా విధించింది. జట్టు మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించారు. ఈ మ్యాచ్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టుపై కూడా జరిమానా విధించబడింది. ఆ జట్టు కూడా నిర్ణీత సమయంలో తమ ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఇప్పుడు భారత జట్టు ఈ తప్పు చేసింది. భారత జట్టు నిర్ణీత సమయం కంటే 2 ఓవర్లు తక్కువ వేసింది, దానివల్ల ఈ నష్టం జరిగింది. భారత జట్టు ఆస్ట్రేలియాపై మూడో వన్డేలో 43 పరుగుల తేడాతో ఓడిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 412 పరుగులు చేయగా, దానికి సమాధానంగా భారత జట్టు 369 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన సెంచరీతో 125 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. ఆమె స్ట్రైక్ రేట్ 198 కావడం విశేషం. మంధాన 63 బంతుల ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 17 ఫోర్లు కొట్టింది. ఈ క్రీడాకారిణి కేవలం 50 బంతుల్లోనే సెంచరీ చేసి చరిత్ర సృష్టించింది. మంధాన కాకుండా దీప్తి శర్మ 72 పరుగుల ఇన్నింగ్స్ ఆడింది. అలాగే, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా 35 ఓవర్లలో 52 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లు ఉన్నప్పటికీ, ఆస్ట్రేలియా మ్యాచ్‌ను గెలిచి సిరీస్‌ను కూడా కైవసం చేసుకుంది. భారత జట్టు వన్డే సిరీస్‌ను కోల్పోయినప్పటికీ, ప్రపంచ కప్‌కు దాని సన్నాహాలు పక్కాగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్మృతి మంధాన అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ఈ లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ ఆస్ట్రేలియాపై 100 సగటుతో 300 పరుగులు చేసింది. ఇందులో ఆమె 2 సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ చేసింది. దీప్తి శర్మ కూడా 66 సగటుతో 132 పరుగులు చేసింది. బౌలింగ్‌లో క్రాంతి గౌడ్ 5 వికెట్లు తీసి మంచి ప్రదర్శన కనబరిచింది. అరుంధతి రెడ్డి, దీప్తి శర్మ చెరో 4 వికెట్లు పడగొట్టారు. ఇప్పుడు సొంత గడ్డపై జరగబోయే ప్రపంచ కప్‌లో భారత జట్టు ఎలా ఆడుతుందో, అది తన మొదటి ప్రపంచ కప్ గెలవగలదా అనేది చూడాలి. భారత మహిళా జట్టు సిరీస్ కోల్పోయినప్పటికీ, ఈ మ్యాచ్‌లలో వారి బ్యాటింగ్‌లో ఉన్న దూకుడు ప్రశంసనీయం. స్మృతి మంధాన అద్భుతమైన ఫామ్ ప్రపంచ కప్‌లో జట్టుకు చాలా ఉపయోగపడుతుంది. స్లో ఓవర్ రేట్ అనేది ఒక చిన్న తప్పే అయినా, ఐసీసీ నిబంధనల ప్రకారం జరిమానా తప్పదు. ఈ పొరపాట్ల నుండి నేర్చుకుని ప్రపంచ కప్‌లో మెరుగైన ప్రదర్శన టీమిండియా ఇవ్వాలని అభిమానులు ఆశిస్తున్నారు.



# హాంకాంగ్ సిక్సస్ కోసం భారత జట్టు కెప్టెన్‌గా కార్తీక్

భారత మాజీ క్రికెటర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మెంటర్ దినేష్ కార్తీక్ క్రికెట్ మైదానంలోకి తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. అతను మరోసారి టీమిండియా మాజీ స్పిన్ లెజెండ్ రవిచంద్రన్ అశ్విన్‌తో కలిసి మైదానంలో కనిపించనున్నాడు. నవంబర్ 7 నుంచి 9 వరకు జరిగే హాంకాంగ్ సిక్సస్ 2025 కోసం కార్తీక్ భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. కార్తీక్ మార్గదర్శకత్వంలో, బెంగళూరు గత సీజన్‌లో మొదటి టైటిల్‌ను గెలుచుకుంది. అతను తన అంతర్జాతీయ అనుభవం, కెప్టెన్సీ నైపుణ్యాలు, తుఫాన్ బ్యాటింగ్‌తో జట్టు పనిని సులభతరం చేయగలడు. కెప్టెన్‌గా నియమితులైన తర్వాత, కార్తీక్ మాట్లాడుతూ, "ఇంత గొప్ప చరిత్ర, ప్రపంచ గుర్తింపు కలిగిన టోర్నమెంట్ అయిన హాంకాంగ్ సిక్సెస్‌లో టీమ్ ఇండియాకు నాయకత్వం వహించడం గౌరవంగా ఉంది. ఇంత అద్భుతమైన రికార్డులు కలిగిన ఆటగాళ్ల బృందానికి నాయకత్వం వహించాలని నేను ఎదురు చూస్తున్నాను" అని తెలిపాడు. కార్తీక్ 2004లో భారత జట్టులోకి అరంగేట్రం చేసి 2022లో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. టీమిండియా తరపున 26 టెస్టులు, 94 వన్డేలు, 60 టీ20లు ఆడిన ఈ అనుభవజ్ఞుడిని తిరిగి మైదానంలోకి చూడటం అభిమానులు ఆనందంగా ఉంటుంది. అతను 257 ఐపీఎల్ మ్యాచ్‌లలో కూడా ఆడాడు. 3,577 పరుగులు చేశాడు. కార్తీక్‌కు ఐపీఎల్‌లో అనేక జట్లకు ఆడిన అనుభవం ఉంది. అతను ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ లయన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. టోర్నమెంట్‌కు కార్తీక్ అందించిన సహకారం గురించి క్రికెట్ హాంకాంగ్ ఛైర్మన్ బుర్జీ ష్రాఫ్ వ్యాఖ్యానిస్తూ, "హాంకాంగ్ సిక్సర్స్ 2025 కోసం టీమ్ ఇండియా కెప్టెన్‌గా దినేష్ కార్తీక్‌ను స్వాగతిస్తున్నందుకు మేం చాలా సంతోషంగా ఉన్నాం. అతని నాయకత్వం, అనుభవం పోటీకి అపారమైన విలువను జోడిస్తాయి. అతని ఉనికి ఈ అద్భుతమైన క్రికెట్ పండుగను చూడటానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఆకర్షిస్తుందని మేం విశ్వసిస్తున్నాం" అని అన్నారు.

# జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి వచ్చేనా?

ప్రస్తుత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా భారత క్రికెట్ జట్టు వెస్టిండీస్‌తో తన స్వదేశీ సిరీస్‌ను ప్రారంభించనుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో ప్రారంభమవుతుంది. ప్రస్తుత ఇది టీమిండియా రెండవ టెస్ట్ సిరీస్ అవుతుంది. సెప్టెంబర్ 24న ఈ సిరీస్‌కు టీమిండియాను ఎంపిక చేస్తారు. దీనికి ముందు, ఆటగాళ్ల ప్లేస్‌మెంట్‌ల గురించి ప్రశ్నలు లేవనెత్తుతూ కొన్ని ఊహాగానాలు వెలువడ్డాయి. వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ఇండియా-వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌లో పాల్గొనలేడు. ఇంగ్లాండ్ పర్యటనలో తన కాలి గాయం నుంచి అతను ఇంకా కోలుకోలేదు. దీంతో అతను సిరీస్ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. పంత్ గైర్హాజరీలో, ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలను చేపట్టనున్నాడు. నారాయణ్ జగదీశన్ రిజర్వ్ కీపర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. భారత టెస్ట్ జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి రావడం ఖాయం. అతను భారత పిచ్‌లపై సమర్థవంతంగా పనిచేస్తాడు. అతను బ్యాటింగ్‌తో కూడా ఉపయోగకరంగా ఉంటాడు. ఇది అతని సహకారాన్ని పెంచుతుంది. అతనితో పాటు, టీమిండియా స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ కూడా ఉంటారు. మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లలో, మిగతా అన్ని స్థానాలు ఫిక్స్ అయ్యాయి. కానీ ఒక స్థానానికి కరుణ్ నాయర్, దేవదత్ పడిక్కల్ మధ్య పోటీ ఉంది. దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత నాయర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. కానీ, అక్కడ తనదైన ముద్ర వేయలేకపోయాడు. గాయం కారణంగా పడిక్కల్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయలేదు. అతను ఇప్పుడు ఫిట్‌గా ఉన్నాడు. ఇటీవల ఇండియా ఏ తరపున అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. ఇతర బ్యాట్స్‌మెన్‌లలో, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ ఎంపిక కావడం ఖాయం. ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఎంపికయ్యే అవకాశం ఉంది. వీరిలో బుమ్రా రెండవ టెస్ట్ మాత్రమే ఆడతాడని భావిస్తున్నారు. అతను ప్రస్తుతం ఆసియా కప్‌లో ఆడుతున్నాడు. దీని ఫైనల్ సెప్టెంబర్ 28న జరగనుంది. మొదటి టెస్ట్ అక్టోబర్ 2న జరుగుతుంది. రెండింటి మధ్య నాలుగు రోజులు మాత్రమే ఉంటుంది. పనిభారం నిర్వహణను పరిగణనలోకి తీసుకుంటే, బుమ్రాకు మొదటి టెస్ట్ నుంచి విశ్రాంతి ఇవ్వవచ్చు.





# అభిషేక్- గిల్‌పై యోగరాజ్‌సింగ్ ప్రశంసల వర్షం

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించారు. ఈ మ్యాచ్ అనంతరం మాజీ క్రికెటర్ యోగరాజ్ సింగ్ వారిద్దరి ప్రదర్శనపై ప్రశంసల వర్షం కురిపించారు. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను చూస్తుంటే వారికి 250 పరుగుల లక్ష్యం ఇచ్చినా దాన్ని ఛేదించగలరని యోగరాజ్ సింగ్ అభిప్రాయపడ్డారు. అయితే దీని కోసం వారు కనీసం 15 ఓవర్ల వరకు క్రీజులో నిలబడాలని ఆయన సూచించారు. "అభిషేక్ 12-15 ఓవర్ల వరకు ఆడాలని నేను కోరుకుంటున్నాను. జట్టు చాలా వరకు వీరిద్దరిపైనే ఆధారపడుతోంది." అని యోగరాజ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్తాన్‌పై జరిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరూ కలిసి 105 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అందులో అభిషేక్ శర్మ 74 పరుగులు, శుభ్‌మన్ గిల్ 47 పరుగులు చేశారు. అదే సమయంలో శుభ్‌మన్ గిల్ తన తప్పుల నుంచి నేర్చుకోవాలని యోగరాజ్ సింగ్ సలహా ఇచ్చారు. "శుభ్‌మన్ గిల్ ఒకే రకమైన బంతికి రెండుసార్లు బౌల్డ్ అయ్యాడు. అతడు ఈ విషయంలో మెరుగుపడాలి. మీరు ఎంత గొప్ప ఆటగాడు అయినా సరే, ఆట కంటే గొప్పవారు కాదు. ఆటగాళ్లు ఎప్పుడూ విద్యార్థిలా ఉండాలి" అని ఆయన సూచించారు. యువరాజ్ సింగ్ తండ్రి అయిన యోగరాజ్, అభిషేక్ శర్మ గురించి ఒక గొప్ప జోస్యం చెప్పారు. "అభిషేక్ శర్మ 20 ఓవర్ల పాటు క్రీజులో నిలబడితే, అతడు కచ్చితంగా 200 పరుగులు సాధించగలడు" అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే కపిల్ దేవ్ లాంటి దిగ్గజాలు యువ ఆటగాళ్లను తయారు చేయాలని యోగరాజ్ సింగ్ సూచించారు. "కపిల్ దేవ్ నా చిన్ననాటి స్నేహితుడు. అతడు గొప్ప క్రికెటర్. అతడికి క్రికెట్ గురించి చాలా తెలుసు. అతడి లాంటి దిగ్గజాలు కనీసం ఒకరిద్దరు ఆటగాళ్లను తయారు చేయాలి" అని యోగరాజ్ సింగ్ అన్నారు.

24-09-25 Samayam_Layout 1 9/24/2025 3:03 AM Page 12



# లగ్జరీ కార్ల స్మగ్లింగ్ కేసులో కస్టమ్స్ దాడులు

**నటులు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ నివాసాల్లో సోదాలు**





కొచ్చి, సెప్టెంబర్ 23: మలయాళం స్టార్ హీరోస్ దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్ నివాసాలపై కస్టమ్స్ అధికారులు మెరుపు దాడులు చేశారు. ఈ దాడులు మంగళవారం కొచ్చిలో పృథ్వీరాజ్ థేవరాలోని ఇంట్లో, అలాగే దుల్కర్ సల్మాన్ పనమ్పిల్లి నగర్‌లోని ఇంట్లో జరిగాయి. పృథ్వీరాజ్ తిరువనంతపురంలోని ఇంటిని కూడా అధికారులు తనిఖీ నిర్వహించారు. భూటాన్ నుంచి భారత్‌లోకి అక్రమంగా లగ్జరీ కార్లను స్మగ్లింగ్ చేస్తున్న ఒక పెద్ద నెట్‌వర్క్‌పై కస్టమ్స్ అధికారులు దేశవ్యాప్తంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రముఖుల ఇళ్లపై దాడులు చేపట్టారు. కేరళలోని కొచ్చి, కోజికోడ్, మలప్పురంతో సహా దాదాపు 30 ప్రాంతాల్లో ఈ దాడులను ఏకకాలంలో కస్టమ్స్ అధికారులు చేపట్టారు. ఈ ఆపరేషన్‌కు 'నమ్‌కూర్' అని పేరు పెట్టారు. భూటాన్ సైన్యం ఉపయోగించిన లగ్జరీ కార్లను వేలంలో తక్కువ ధరలకు విక్రయించారు. అయితే ఈ పాత వాహనాలను కస్టమ్స్ సుంకాలు చెల్లించకుండా భారత్‌లోకి అక్రమంగా తరలిస్తున్నట్లు- కస్టమ్స్ అధికారులకు నిఘా వర్గాల ద్వారా సమాచారం అం౦. దీంతో దేశ వ్యాప్తంగా పలువురు, సినీ , రాజకీయ, వ్యాపార ప్రముఖుల నివాసాలపై కస్టమ్స్ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ హై-ఎండ్ వాహనాలను ముందుగా హిమాచల్ ప్రదేశ్‌కు అక్రమంగా రవాణా చేసి, అక్కడ తాత్కాలిక చిరునామాలతో రిజిస్టర్ చేసుకుంటారు ఈ లగ్జరీ కార్ల ముఠా. ఆ తర్వాత వీటిని ప్రముఖ సినీ నటు-లు, వ్యాపారవేత్తలకు ఓ ముఠా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు- అధికారులు గుర్తించారు. ఈ అక్రమ రవాణా కోసం ఏజెంట్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు- చేసుకున్నారని అధికారులు తెలిపారు. భూటాన్- భారత్ మధ్య ఉన్న వ్యాపార ఒప్పందాల్లోని లసుగులను ఉపయోగించుకుని ఈ స్మగ్లింగ్‌కు పాల్పడు తున్నారని సమాచారం. భూటాన్‌లో ఈ వాహనాలను వేలంలో కొనడం చట్టబద్ధమే అయినప్పటికీ, భారత్‌లోకి సరైన పన్నులు చెల్లించకుండా తీసుకువచ్చి అమ్మడం కస్టమ్స్ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతోందని అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ కేరళ, లక్షద్వీప్ కమిషనర్ పర్యవేక్షణలో జరుగుతోంది. సినీనటు-ల ఇళ్లతో పాటు- కలమస్సేరిలోని వ్యాపారవేత్తల నివాసాలు, మలప్పురం, కోజికోడ్‌లోని కార్ డీలర్‌షిప్‌లపై కూడా అధికారులు దాడులు చేస్తున్నారు.౦



# నాలుగుసార్లు మృత్యుముఖం నుంచి బయటపడ్డా

**కాంతారా నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి వెల్లడి**

'కాంతార చాప్టర్ 1' షూటింగ్ సమయంలో నాలుగు సార్లు తాను చనిపోయేంత ప్రమాదం జరిగిందని.. ఆ దేవుడే తనను కాపాడాడని నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి అన్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో రిషబ్, రుక్మిణి వసంత్ పాల్గొన్నారు. కాంతార షూటింగ్‌లో జరిగిన ప్రమాదాల గురించి రిషబ్ స్పందించారు. షూటింగ్ సమయంలో తనకు నాలుగుసార్లు ప్రమాదం జరిగిందని రిషబ్ తెలిపారు. అప్పుడే తాను చనిపోయేవాడినేనని, ఆ దేవుడే తనను కాపాడాడని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఈ చిత్రం పూర్తయిందని చెప్పారు. ఈ సినిమా కోసం టీ-మ్ అంతా మూడు నెలలు నిరంతరం పని చేసిందని విశ్రాంతి కూడా తీసుకోలేదని తెలిపారు. ప్రతిఒక్కరూ దీన్ని వారి సొంత సినిమాగా భావించారని చెప్పారు. అలా అనుకున్నారు కాబట్టే ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించగలిగామన్నారు. సెట్‌లో ఎన్నో ప్రమాదాలు జరిగాయని..అవన్నీ మీడియాలో వచ్చాయని వివరించారు. ఈ సినిమా ప్రారంభంలో చిత్రబృందంలోని వారంతా కొన్ని ప్రతిజ్ఞలు చేశారంటూ షేర్ అయిన పోస్టర్లపై రిషబ్ శెట్టి స్పందించారు. అవన్నీ ఫేక్ అని అన్నారు. కాంతార చాప్టర్ 1' టీ-మ్‌లోని వారు ధూమ-పానం, మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉన్నారని, ఈమేరకు వాళ్లు ప్రతిజ్ఞ చేసినట్లు- కొన్ని వార్తలు వచ్చాయి. నేను ప్రొడక్షన్ వారిని అడిగితే అలాంటిదేం లేదన్నారు. ఆ పోస్టర్లు అన్నీ ఫేక్. ఉద్దేశపూర్వకంగా అలాంటివి సృష్టించారంతే. వాటితో మా టీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని రిషబ్ తెలిపారు. కాంతార చాప్టర్ 1'లో రిషబ్ శెట్టి సరసన రుక్మిణి వసంత్ నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో ఆమె రాణి పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. నా కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం ఆనందంగా ఉంది. టీమ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రిషబ్ గొప్ప నటుడు. కొన్ని సన్నివేశాల్లో ఆయన నటన చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమా నా ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చింది. నా జీవితాన్ని మార్చేసిందని రుక్మిణి ఎమోషనల్ అయ్యారు.

# సోషల్ మీడియా షేక్ చేస్తున్న రుక్మిణి..!



రుక్మిణి వసంత్ ప్రెజంట్ యూత్ ఆడియన్స్ కి ఒక క్రష్ గా మారింది. కన్నడలో సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సప్త సాగరాలు దాటి సినిమాతో సౌత్ ఆడియన్స్ అందరికీ దగ్గరైంది. ఇప్పటికే తమిళ్ లో వరుస క్రేజీ ప్రాజెక్ట్ లు చేస్తున్న అమ్మడు మోస్ట్ హ్యాపెనింగ్ మూవీ కాంతారా ప్రీక్వెల్ లో ఛాన్స్ అందుకుంది. కాంతారా సినిమాకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే.. ఆ క్రేజ్ ని మరింత పెంచేలా రుక్మిణి తోడవుతుంది. కాంతారా ప్రీక్వెల్ లో రుక్మిణి వసంత్ కనకావతి రోల్ లో నటిస్తుంది. మహారాణి గెటప్ లో రుక్మిణి పోస్టర్ రిలీజ్ తోనే సూపర్ అనేశారు. ఇక కాంతారా ప్రీక్వెల్ ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ కాగా అందులో రుక్మిణి సీన్స్ అయి-ంతే వేరే లెవెల్ అనేలా ఉన్నాయి. రుక్మిణి వసంత్ కనకావతి రోల్ లో వారెవా అనిపించేసింది. అసలే యూత్ ఆడియన్స్ లో ఆమె క్రేజ్ ఒక రేంజ్ లో ఉండగా కాంతారా ట్రైలర్ లోనే రుక్మిణి వసంత్ సీన్స్ ఇంప్రెస్ చేశాయి. కాంతారా లో ఆమెను తీసుకోవడానికి రీజనే ఆమెకు ఉన్న ఈ పాపులారిటీ వర్క్ అవుట్ అవుతుందని. జస్ట్ ట్రైలర్ రిలీజ్ అయ్యింది అంతే అందులో ఆమె షాట్స్ ని ఫోటోల రూపంలో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఈమధ్య కాలంలో ఏ హీరోయిన్ కి రాని క్రేజ్ రుక్మిణి వసంత్ కి వచ్చింది.

# నానితో కలిసి రాలేదు పీకేతోనైనా కలిసొస్తుందా?



కన్నడ బ్యూటీ ప్రియాంక మోహన్ నాని హీరోగా నటించిన గ్యాంగ్ లీడర్‌తో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అప్పటికి కన్నడలో ఒక్క సినిమానే చేసింది. అయినా నాని టీమ్ అందం, అభినయం గల నాయిక కావడంతో మరో ఆలోచన లేకుండా ఎంపిక చేసారు. ఈ సినిమా కమర్శియల్ గా సక్సెస్ కానప్పటికీ నటిగా ఓ ఐడెంటిటీని తెచ్చిపెట్టింది. అటుపై శర్వానంద్ కు జోడీగా శ్రీకారంలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా కూడా అమ్మడిని నిరాశ పరిచింది. దీంతో టాలీవుడ్ లో మళ్లీ ఛాన్స్ రావడానికి మూడేళ్లు పట్టింది. మధ్యలో తమిళ్ లో కొన్ని సినిమాలు చేసింది. అటుపై మళ్లీ ప్రియాంక మోహన్ బాధ్యత నానినే తీసుకున్నాడు. సరిపోదా శనివారంలో హీరోయిన్ గా అవకాశం ఇచ్చాడు. ఈ సినిమా మాత్రం మంచి విజయం సాధించింది. కానీ వెంటనే అవకాశాలు అందుకోవడంలో మాత్రం మళ్లీ విఫలమైంది. సరిగ్గా అదే సమయంలో ఓజీ సినిమాకు సుజీత్ హీరోయిన్ గా ఛాన్స్ ఇచ్చాడు. పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న చిత్రమిది. ఈ సినిమాపై అంచనాలు ఎలా ఉన్నాయి? అన్నది చెప్పాల్సిన పనిలేదు. పవన్ కూడా చాలా ఆశలు పెట్టుకున్న ప్రాజెక్ట్ ఇది. అన్ని వైఫల్యాలకు ఓజీ సక్సెస్ ఒక్కటే సమాధానం చెబుతుందని నమ్ముతున్నారు. అటు ప్రియాంక ఆశలన్నీ కూడా ఇదే ప్రాజెక్ట్ పై ఉన్నాయి. ఈ సినిమా విజయంతో బిజీ నటిగా మారాలని ఆశీస్తుం ది. ప్రియాంక గురించి పీకే ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ప్రత్యేకంగా మాట్లాడిన సంగతి తెలిసిందే. ప్రతిభావంతురాలని.. మంచి పాత్రతో ప్రేక్షకుల్ని అలరిస్తుందన్నారు. ఇండస్ట్రీలో మంచి భవిష్యత్ ఉంటుందని ఆకాంక్షించారు. మరేం జరుగుతుందన్నది చూడాలి. అయితే ఇక్కడే ఓ వార్త కూడా తెరపైకి వస్తోంది. పవన్ కళ్యాణ్ తో హీరోయిన్ గా నటించిన భామలు పెద్దగా సక్సెస్ అవ్వలేదనే విమర్శ చాలా కాలంగా ఉంది.

# ఓజీ అడ్వాన్స్ బుకింగ్ హంగామా

అగ్ర కథానాయకుడు పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓజీ. ఈ సినిమాకు సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తుండగా.. డీవీవీ ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్ర యూనిట్. అయితే తాజాగా ఈ మూవీకి సం బం ఓధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుం ఓది చిత్రయూనిట్. ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ ఒపెన్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. బుకింగ్ వెబ్‌సైట్స్ బుక్‌మైషోతో పాటు డిస్ట్రిక్ట్ యాప్‌లలో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ అందుబాటులో ఉన్నాయని పేర్కొంది.



# మిరాయ్‌లో వైబ్ ఉంది పాట జోడింపు



యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా, రితికా నాయక్ హీరోయిన్‌గా నటించిన సైన్స్-ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'మిరాయ్' సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన అన్ని చోట్ల మంచి కలెక్షన్లు రాబడుతూ, తేజ సజ్జ కెరీర్‌లో మరో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచింది. అయితే, సినిమా విడుదల రోజున ప్రేక్షకులు ఓ విషయంలో తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రీ రిలీజ్ ప్రమోషన్లలో సెన్సేషన్‌గా మారిన 'వైబ్ ఉంది' అనే పాట, చిత్రంలో ఎక్కడా కనిపించకపోవడం ఆ నిరాశకు కారణమైంది. యూత్‌లో దూసుకుపోయిన ఈ పాటను థియేటర్లో చూసేందుకు వచ్చినవారికి అది కనిపించకపోవడం కొంత డిజప్పాయింట్ చేసింది. చివరికి ప్రేక్షకుల డిమాండ్‌కు తలొగ్గిన చిత్రబృందం, సెప్టెంబర్ 23 నుండి 'వైబ్ ఉంది' పాటను సినిమాలో ప్రత్యేకంగా కలిపి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు- అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ పాటను స్క్రీన్ మీద చూడాలని ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు. ఈ పాట థియేటర్లలో ప్రదర్శించ బోతున్నట్టు- తెలిసిన వెంటనే సోషల్ మీడియాలో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూవీ ఇప్పటికే వంద కోట్ల వసూళ్లు క్రాస్ చేయగా, రానున్న రోజులలో మరిన్ని రికార్డులు సాధించనుందని అంటున్నారు.

# బేబీబంప్‌తో కత్రినా కైఫ్

బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కై-ఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తల్లిదండ్రులు కాబోతున్నట్లు- తెలుపుతూ ఫొటోను పంచుకున్నారు. వారి జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకు తున్నట్లు- సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కొత్త అధ్యాయం ప్రారంభం కానుందంటూ కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దీంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొన్నేళ్ల ప్రేమ ప్రయాణం అనంతరం కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ 2021లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్లు- ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఆమె వదులుగా ఉండే దుస్తులు ధరించిన ప్రతిసారీ సోషల్ మీడియాలో ఈ వార్తపై ప్రచారం జరిగేది. 'అలాంటి శుభవార్త ఉంటే వే-ంమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అంటూ ఈ జంట పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఇప్పుడు వారు అధికారికంగా ఈ శుభవార్త పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు.కత్రినా 'మల్లీశ్వరి'గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చారు. ఆ తర్వాత బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన 'అల్లరి పిడుగు'లోనూ సందడి చేసిన విషయం తెలిసిందే. చివరిగా విజయ్ సేతుపతితో కలిసి 'మెర్రీ క్రిస్మస్'తో మెప్పించారు. దీని తర్వాత ఆమె మరో ప్రాజెక్ట్‌ను అంగీకరించలేదు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**